# 20న నర్సాపూర్‌లో బోనాల పండగ

**-మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి**

**నర్సాపూర్, జూలై 18 ప్రభాతవార్త :** ఈ నెల 20, 21 తేదీలలో నర్సాపూర్‌లో గ్రామ దేవతలకు బోనాల పండగ నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ పట్టణంలో ఆదివారం, సోమవారం రెండురోజులపాటు బోనాలపండగ ఉత్సవాలను నిర్వహిస్తామని తెలిపారు. ఈమేరకు పట్టణం లోని కొలువైన గ్రామదేవతలు ముత్యాలమ్మ, నల్లపోచమ్మ, భూలక్ష్మమ్మ, దుర్గామాత ఆలయాల్లో గ్రామదేవతలకు బోనాలు ఊరేగించి సమర్పిస్తారని చెప్పారు. ఈరెండురోజులపాటు నర్సాపూర్‌పట్టణ ప్రజలంతా అంగరంగ వైభవంగా బోనాలపండగను ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని మున్సిపల్ కమిషనర్ శ్రీరామ్‌చరణ్‌రెడ్డి సూచించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, ఎన్విరాన్మెంట్ ఎఈ శ్రీకాంత్, శానిటరీ ఇన్స్పెక్టర్ మహేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## పంచాయతీ అభివృద్ధిపై శిక్షణ

**కొండాపూర్, జూలై 18 ప్రభాతవార్త :** మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులకు, వివిధ శాఖల అధికారులకు శుక్రవారం పంచాయతీ అభివృద్ధి అనే అంశంపై శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపిడిఓ సత్తయ్య మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి సంబంధించిన వివిధశాఖలపరంగా చేపడుతున్న కార్యక్రమాల వివరాల ఆధారంగా జాతీయ గ్రామ పంచాయతీ అవార్డుల కోసం ఆన్లైన్లో అభివృద్ధి సూచికల వివరాలు పొందుపరచాల్సి ఉంటుందన్నారు. ఒక గ్రామ పంచాయతీ సాధించిన లక్ష్యాలను వాటికి సంబంధించిన వివరాలను పొందుపరిస్తే ఆ వివరాల ఆధారంగా అవార్డుల ఎంపిక ఉంటుందన్నారు. ప్రతి శాఖకు సంబంధించిన కార్యక్రమాల వివరాలు సంబంధిత డిపార్ట్మెంట్స్ నుండి తీసుకోవాల్సిందిగా కార్యదర్శులకు నిర్దేశించారు. ప్రతి శాఖ అధికారి వాస్తవమైన రిపోర్ట్సును అందజేయాలని కోరారు. గ్రామపంచాయతీ అభివృద్ధిలో భాగంగా పంచాయతీ రాజ్ శాఖ నిర్దేశించిన తొమ్మిది అంశాలకు సంబంధించిన గణాంకాలను పొందుపరచాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీవో శ్రీనివాస్, ఏపిఓ వీరప్ప, ఏపీఎం సరిత, ఏఈ ఆర్ డబ్ల్యూ ఎస్ రవికుమార్, ఐసిడిఎస్ సూపర్వైజర్ శామల, విమల, మెడికల్ ఆఫీసర్ లక్ష్మినారాయణ పాల్గొన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ హైమావతి

## విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదు

**సిద్దిపేట జిల్లా కలెక్టర్ హైమావతి**

**మర్కుక్, జులై 18 (ప్రభాతవార్త):** విద్య, వైద్యంలో నాణ్యత తప్పనిసరి అని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని జిల్లా కలెక్టర్ హైమావతి హెచ్చరించారు. శుక్రవారం మర్కుక్‌లో ఆమె ఆకస్మికంగా పర్యటించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఆరోగ్యకేంద్రం, తహసీల్దార్ కార్యాలయంను అకస్మికంగా తనిఖీ చేశారు. అలాగే నూతనంగా నిర్మించిన మండల సమీకృత కార్యాలయ భవనాన్ని పరిశీలించారు. జెడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల కోసం ఇప్పటి నుండే ప్రణాళికబద్ధంగా చదువుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో నూతన మెనూను తప్పనిసరి పాటించాలని తెలిపారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో వైద్య సదుపాయాలపై రోగులను అడిగి తెలుసుకున్నారు. వైద్యం పట్ల నిర్లక్ష్యం వహించవద్దని వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు వేగవంతం చేయాలని, లబ్ధిదారులకు విడతల వారీగా వారి బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. విద్య, వైద్యం పట్ల రాజీ పడకుండా నాణ్యత పాటిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్య, రోగులకు మంచి వైద్యం అందించాలని తెలిపారు. సమీకృత కార్యాలయ భవనంలో మిగిలిపోయిన పనులను పూర్తిచేసి తహసీల్దార్, ఎంపిడిఓ కార్యాలయాల మార్పు అంశంపై ఉన్నతస్థాయి అధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఐ దామోదర్, ఎంపిడివో అశోక్‌కుమార్, ఎంఈఓ వెంకటరాములు, ఆర్ఐ శ్రీధర్, కార్యదర్శి శాంతి, మిషన్ భగీరథ ఏఈ భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

**మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్**



నార్సింగిలో పర్యటిస్తున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**చిన్నశంకరంపేట (నార్సింగి), జూలై 18, ప్రభాతవార్త:** పాఠశాలలకు కళాశాలలకు విద్యార్థినీ విద్యార్థులను పంపించి హాజరు శాతం పెంచి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నార్సింగిలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి జడ్పీహెచ్‌ఎస్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలను, వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, ఫ్రైడే డ్రై డే కార్యక్రమ నిర్వహణ కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతుందని ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులను బడికి పంపించి నూరు శాతం హాజరు శాతమే లక్ష్యంగా పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు బాసటగా నిలవాలన్నారు. తల్లిదండ్రులు పండుగలని వ్యవసాయ పనులని పిల్లలను బడికి వెళ్లకుండా మాన్పించడం వల్ల హాజరు కోల్పోవడంతో పాటు పాఠాలలో వెనుకబడి విద్యలో వెనుకబాటుతనం కనపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ మార్కులే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మెరుగైన వసతులు, నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. 10వ తరగతి ఫలితాల్లో మంచి పర్సంటేజీ తీసుకురావడం జరిగిందని, ఇంటర్లో డ్రాప్ అవుట్లు కారణంగా పర్సంటేజీలో వెనుకబడి ఉన్నామన్నారు. రానున్న రోజుల్లో ఉత్తమ పర్సంటేజ్ లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల హాజరు శాతం పెంచడంలో తల్లిదండ్రులు, చదువులు చెప్పే గురువులు తోడ్పాటు నందించాలని సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను పరిశీలిస్తూ సాధ్యమైనంత త్వరగా ఇండ్లు నిర్మించుకోవాలని దశలవారీగా బిల్లులు అత్యంత పారదర్శకంగా లబ్ధిదారులు ఎకౌంట్లో డబ్బులు జమ అవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమ అమలు తీరును స్వయంగా పరిశీలించి ప్రాంతాల్లో డ్రై డే కార్యక్రమం నిర్వహించి నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల లార్వాను పరిశీలించారు. వైద్య ఆరోగ్య శాఖ, అధికారులు కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. మురికినీరు, నిల్వ ఉన్న నీరు, ఇళ్ల పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని పరిశీలించి, దోమల లార్వాను గుర్తించి నిర్మూలిస్తామని, స్థానికులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వంగ్దల్ సంతోష్‌ను ఆదుకోవాలి

**-అదనపు కలెక్టర్‌కు జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు**

**సిర్గాపూర్, జూలై 18, ప్రభాతవార్త:** రోడ్డు ప్రమాదానికి గురై మంచానికే పరిమితమైన న్యూరో సమస్యతో అవస్థలుపడుతున్న మండల పరిధిలోని వంగ్దల్ గ్రామానికి చెందిన బిరాదర్ సంతోష్ ఆటోను తోలుతూ కుటుంబాన్ని పోషిస్తుండగా 5 సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై మంచానికి పరిమితమయ్యారు. గురువారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతు హుస్సేన్‌నాయక్ మండల పరిధిలోని గైరాన్ తండాను సందర్శించి వంగ్దాల్ మీదుగా తిరిగి వెళుతూ సంతోష్ పడుతున్న పాట్లను తెలుసుకుని సంతోష్ ఇంటికి చేరుకుని సంతోస్ దీనావస్థపై జాటోతు హుస్సేన్ నాయక్ చలించిపోయి 10వేల రూపాయల ఆర్థిక సహాయం అందించి ప్రభుత్వ పరంగా సంతోక్‌కు సహాయం చేయాలని అక్కడే ఉన్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్‌కు సూచించారు.

**కుటుంబాన్ని ఆదుకుంటాం: అదనపు కలెక్టర్...**

మండల పరిధిలోని వంగ్దాల్ గ్రామానికి చెందిన సంతోష్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకుంటామని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ కుటుంబానికి భరోసా ఇచ్చారు. రోడ్డు ప్రమాదానికిగురై కాళ్లు, చేతులు చచ్చుబడిపోవడంతో మంచానికేపరిమితమైన సంతోష్‌ను భార్య అన్నితానై సేవలందిస్తున్నందున పించను మంజూరయ్యేలాచేసి ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటామని అదనపుకలెక్టర్ చంద్రశేఖర్ హామిఇచ్చారు.

# ప్రజలు ప్లాస్టిక్‌కు దూరంగా ఉండాలి

**మంత్రి పొన్నం ప్రభాకర్**

**హుస్నాబాద్ రూరల్, జూలై 18, ప్రభాతవార్త**

పట్టణంలో శుక్రవారం ఉదయం మంత్రి పొన్నం ప్రభాకర్ పార్టీ శ్రేణులతో కలిసి మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మున్సిపల్ అధ్వర్యంలో నిర్వహించిన ప్లాస్టిక్ వాడకం వల్ల ఎదురయ్యే సమస్యలపై ప్రజలకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ 2024, 2025 సర్వేలో హుస్నాబాద్ మున్సిపాలిటీకి జాతీయస్థాయిలో 139వ ర్యాంకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రస్థాయిలో మొత్తం 150 మున్సిపాలిటీలు పోటీపడగా హుస్నాబాద్ 9వ స్థానంలో నిలవడం సంతోషకరమన్నారు. ఇక సిద్దిపేట జిల్లా విషయానికి వస్తే జిల్లాలో మొదటి స్థానంలో ఓడిఎఫ్ ప్లస్ ప్లస్ సర్టిఫికెట్ పొందడం పట్ల మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్‌గౌడ్‌తో పాటు సిబ్బందిని అభినందించి స్వీట్లు పంపిణీ చేయడంతోపాటు కార్మికులకు టీషర్టులు పంపిణీ చేశారు. హుస్నాబాద్ సుందరీకరణలో భాగంగా ఆరెపల్లిలో నిర్మించిన త్రిశూలం వాటర్ ప్లాంటేన్‌ను మంత్రి ప్రారంభించారు. పట్టణంలోని సిసిరోడ్డు, మురుగు కాలువలు పెద్దఎత్తున పూర్తవుతున్నాయని ఈ వర్షా కాలం నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకుంటామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నుండి ప్రజలకోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గుర్తు చేశారు. అనంతరం హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వైద్య సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వాటర్ ప్లాంట్ లేక రోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకున్న మంత్రి 24 గంటలలో ఇక్కడ వాటర్ ప్లాంట్ ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు. అంతకముందు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్న మంత్రి పట్టణ, నియోజకవర్గ ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని అందుకు బదులుగా స్టీల్, బట్ట సంచులను వాడుకోవాలన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

## మాచాపూర్ ఎల్లమ్మ గుడిలో చోరీ

**చిన్నకోడూరు, జూలై 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని మాచాపూర్ ఎల్లమ్మ గుడిలో గురువారం రాత్రి చోరీ జరిగింది. గుడిలో గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగలగొట్టి నగదును, బంగారం, వెండి అభరణాలు దొంగిలించారు. విషయం తెలుసుకున్న ఎస్ఐ మహ్మద్‌సైఫ్ అలీ సంఘన స్థలానికి చేరుకొని పరిశీలించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని దొంగతానికి పాల్పడిన వ్యక్తులను గుర్తించి త్వరలో పట్టుకుంటామని చెప్పారు.

## ఎండు గంజాయి తరలిస్తున్న ఇద్దరు అరెస్ట్

**పరారీలో ముగ్గురు...**

**మునిపల్లి, జూలై (ప్రభాతవార్త):** మునిపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోని కంకోల్ టోల్‌ప్లాజా వద్ద 600 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్టు ఎస్సై రాజేస్‌నాయక్ తెలిపారు. ఎస్ఐ కథనం ప్రకారం... జహీరాబాద్ నుండి హైదరాబాద్‌కు యాక్టివా స్కూటీపై ఎండు గంజాయి తరలిస్తున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు కంకోల్ టోల్ ప్లాజా వద్ద తనిఖీలు నిర్వహించారు. జహిరాబాదు నుంచి స్కూటీ రాగా వెహికల్‌ను పోలీసులు ఆపి తనిఖీ చేయగా అందులో ఎండు గంజాయి ఉండగా, అతనిని విచారించగా అజింకే పండరి భారతి సచిన్ నాందేడ్ జిల్లా, వీరబోయిన శ్రీకాంత్ అని తెలిపాడని చెప్పారు. గంజాయిను బీదర్‌లో ఇరానీ గల్లీలో ఇర్ఫాన్ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేశామని తెలిపాడు. గంజాయిను తీసుకొని రమ్మని దత్త దేశముఖ్ రూ.10,000, జ్ఞానేశ్వర్ గిరి రూ. 3,000 నగదుతోపాటు యాక్టివా స్కూటీని ఇచ్చాడన్నారు. మునిపల్లి ఎస్ఐ నేరస్థులపై కేసు నమోదు చేసి జైలుకు తరలించామన్నారు. ఇంకా ముగ్గురు పరారీలో ఉన్నారని వారిని త్వరలో పట్టుకుంటామని వివరించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన పోలీస్ సిబ్బంది రాజేష్‌నాయక్, బక్కన్న, సిబ్బంది ఎండి హనీఫ్, మహేష్‌కుమార్, డ్రైవరు అహ్మద్ పాషాను కొండాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుమన్‌కుమార్ అభినందించారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వాహనం సీజ్

**మూడు ట్రిప్పుల డంపు పట్టివేత**

**బెజ్జంకి, జూలై 18. ప్రభాతవార్త :** మండల పరిధిలోని తోటపల్లి గ్రామం నుంచి అర్ధరాత్రి సమయంలో ఇసుకను అక్రమ రవాణా చేస్తున్న అశోక్ లేలాండ్(టిఎస్ 23.టి.8651) వాహనాన్ని గుగ్గిళ్ల క్రాస్ రోడ్డు వద్ద ఎస్ఐ బి.సౌజన్య పట్టుకొని సీజ్ చేసినట్లు తెలిపారు. అలాగే తోటపల్లి గ్రామానికి చెందిన ఎంబరి రాజేందర్ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా మూడు ట్రిప్పుల మేర ఇసుకను నిల్వ చేయగా పట్టుకొని డంప్ యజమానిపై అక్రమంగా రవాణాకు పాల్పడుతున్న వాహనంపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా అభివృద్ధి పనుల పేరుతో ఇసుకను నిల్వ చేసిన అక్రమంగా రవాణా చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనుమతుల మేరకే ఇసుకను రవాణా చేయాలని ఇసుక రవాణా చేసే సమయంలో ఖచ్చితంగా వాహనానికి సంబంధించిన కాగితాలు, లైసెన్స్ ఉండాలన్నారు.

## లంచానికి ఆశపడిన డిప్యూటీ తహసీల్దార్

**ఎసిబి అధికారులను ఆశ్రయించిన రైతు.. కేసు నమోదు**

**ములుగు, జూలై 18 (ప్రభాతవార్త):** లంచానికి ఆశపడ్డ డిప్యూటీ తహసీల్దార్‌పై ఓ రైతు ఏసిబి అధికారులకు ఫిర్యాదు చేయగా డిప్యూటీ తహసీల్దార్‌పై కేసు నమోదు చేసిన సంఘటన ములుగులో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే... మండల పరిధిలోని సింగన్నగూడ గ్రామానికి చెందిన ఓ రైతు తన 16 గుంటల భూమి వివాదాల్లో ఉండగా కోర్టును ఆశ్రయించాడు. ఈ క్రమంలో కోర్టు అట్టి 16 గుంటల భూమి సదరు రైతుకు చెందినదే అని తెలుపుతూ పత్రాలు ఇవ్వగా అట్టి పత్రాలతో తనకు పాస్‌బుక్ మంజూరు చేయాలని కోరుతూ తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నాడు. 16 గుంటల భూమిని పరిశీలించి పాస్‌బుక్ మంజూరు చేయాల్సివుండగా డిప్యూటీ తహసీల్దార్ భవాని రైతు వద్ద నుండి రూ.2 లక్షలు డిమాండ్ చేసింది. రైతు వద్ద డబ్బులు లేకపోవడంతో డిప్యూటీ తహసీల్దార్ డబ్బులు అడిగిన విషయాన్ని ఫోన్‌లో రికార్డుచేసి ఏసిబి అధికారులను ఆశ్రయించాడు. దీంతో శుక్రవారం ఏసిబి డిఎస్పీ సుదర్శన్ సిబ్బందితో కలిసి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకొని డిప్యూటీ తహసీల్దార్‌ను అదుపులోకి తీసుకొని విచారించారు. అలాగే రైతు పాస్‌బుక్ కోసం దరఖాస్తు చేసుకున్న పత్రాలను పరిశీలించారు. రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ తహసీల్దార్ భవానిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని డిఎస్పీ సుదర్శన్ తెలిపారు.

## కుక్కల దాడితో బాలుడు మృతి

**శివ్వంపేట, జూలై 18 (ప్రభాతవార్త) :** వీధి కుక్కల దాడిలో బాలుడు మృతి చెందిన ఘటన రూప్ల తండాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రూప్లతండాకు చెందిన నితిన్(3) సంవత్సరాలు వీధిలో ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడిచేశాయి. కుక్కలు దాడి చేయడంతో నితీష్‌కు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సాయంత్రం ఐదు గంటలకు మృతి చెందాడు.

## డ్రగ్స్‌రహిత సమాజ నిర్మాణానికి కృషిచేద్దాం : సిఐ

**జహీరాబాద్, జూలై 18 ప్రభాతవార్త :** డ్రగ్స్ రహిత సమాజానికి ప్రతి ఒక్కరు సహకరించాలని సిఐ శివలింగం అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో మత్తు పదార్థాలు వాడరాదు-భవిష్యత్తును పాడుచేసుకోరాదు అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌కు సిఐ శివలింగం ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, డ్రగ్స్‌కు దూరంగా ఉండటంతోపాటు ప్రజలు సైతం దూరంగా ఉండేలా చొరవ తీసుకోవాలన్నారు. డ్రగ్స్ వినియోగిస్తే ఆరోగ్యం అదోగతి పాలుకావడంతో పాటు కేసుల బారిన పడతారని, ఫలితంగా కుటుంబాలు రోడ్డుపాలవుతాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటేశం, ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ అధ్యక్ష, కార్యదర్శులు మాణిక్యం, ఎస్ మహిపాల్, డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు దుర్గాప్రసాద్, శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజేష్, కళాశాల అధ్యాపకులు సురేష్, షరీఫ్, అనితారెడ్డి, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ నాయకులు, కార్యకర్తలు తిరుపతి, మహేష్, మహేశ్వర్, వినోద్, మల్లేష్, విద్యార్థులు పాల్గొన్నారు.



వన్ టౌన్ పోలీసు స్టేషన్‌ను తనిఖీ చేస్తున్న సీపీ డా॥అనురాధ

## నీతి నిజాయితీతో విధులు నిర్వహించాలి

**సిపి డా॥ అనురాధ**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నీతి నిజాయితీగా విధులు నిర్వహించి మంచి పేరు తెచ్చుకోవాలని సీపీ డాక్టర్ అనురాధ సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్, మహిళ పోలీసుస్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు స్టేషన్ల చుట్టూ పరిసరాలను సీజ్‌చేసిన వాహనాలను, రిసెప్షన్ రికార్డు, రైటర్ రూమ్‌లను పరిశీలించి పోలీసుస్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పోలీసు అధికారులు, సిబ్బంది తరచుగా గ్రామాలను, పట్టణంలోని వార్డులను సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకోవాలన్నారు. పోలీసు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదగా మాట్లాడి సమస్యలను పరిష్కరించాలన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. ఆన్‌లైన్ గేమ్స్, బెట్టింగ్‌పై, పాత నేరస్తులపై నిఘా పెంచాలన్నారు. సైబర్ నేరాలు, డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. మహిళ పోలీసు స్టేషన్‌లో భార్య భర్తలకు కుటుంబ సభ్యులకు కౌన్సిలింగ్ నిర్వహించేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. వన్‌టౌన్ పోలీసు స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసి అభినందించారు. కార్యక్రమంలో ఎసిపి రవీందర్‌రెడ్డి, వన్‌టౌన్ సీఐలు వాసుదేవరావు, దుర్గ, పోలీసు అధికారులు శ్రీధర్‌గౌడ్, రామకృష్ణ, చంద్రయ్య, నాగరాణి, నవత తదితరులు పాల్గొన్నారు.

## రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి

**-జిల్లా వ్యవసాయాధికారి స్వరూపరాణి**

**గజ్వేల్, జూలై 18 (ప్రభాతవార్త):** ఇఫ్కో నానోయూరియా కేంద్ర ప్రభుత్వం అనుబంధ సంస్థ అయిన నానో యూరియా వాడటం వల్ల వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పాదకత మరియు నాణ్యతను మెరుగుపరుస్తుందని, నేల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుందని జిల్లా వ్యవసాయాధికారి స్వరూపరాణి పేర్కొన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని రైతు వేదికలో ఫర్టిలైజర్స్ డీలర్లకు ఇఫ్కో కంపెనీలోని నానో యూరియా మరియు డిఏపిపై ఇఫ్కో సంస్థ రాష్ట్ర మేనేజర్ కృపాశంకర్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా వ్యవసాయాధికారి స్వరూపరాణి మాట్లాడుతూ కెమికల్‌లేకుండా నానో ఎరువులను తయారుచేయడం జరుగుతుందని, ఎక్కువగా కెమికల్స్ వాడడం వల్ల భూమిలో పోషకాలు తగ్గుతాయని, పంటలుసకాలంలో చేతికందవన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి నానో యూరియాను వాడాలని సూచించారు. నానో యూరియా వాడడం వల్ల విత్తనాల అంకురోతనపత్తిని మెరుగుపరుస్తుందని, నారు మార్పిడి షాక్‌ను తగ్గిస్తుందన్నారు. పంటకు పర్యావరణ ఒత్తిడి, తెగుళ్లు, వ్యాధుల నుండి తట్టుకునే నిరోధక శక్తిని ఇస్తుందని, మొక్కల సేంద్రీయ, రసాయన ఎరువుల పోషక వినియోగ సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుందన్నారు. పంట ఉత్పత్తి, నాణ్యత మెరుగు పర్చడంతో పాటు రైతులకు లాభం చేకూరుతుందన్నారు. నానో యూరియా, డిఏపి పంటలపై పిచికారి మాత్రమే చేయాలని, డ్రిప్‌లో గానీ, ఇసుకలో కానీ కలిపి పంటకు వేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ బాబునాయక్, మండల వ్యవసాయాధికారి నాగరాజు, ఇఫ్కో జిల్లా మేనేజర్ చంద్రబాబునాయుడు, డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గోలి సంతోష్, చిన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న స్వరూపరాణి

# పొరపాటు అధికారులది.. నష్టం సామాన్యులది

* కంప్యూటర్‌లో నమోదుకాక ఏడాదిన్నరగా నిరీక్షణ
* అర్హులైనా అందని ఉచిత విద్యుత్, గ్యాస్
* మిస్సైన ప్రజాపాలన దరఖాస్తుల నమోదుకు అవకాశం ఎప్పుడో?

**జోగిపేట, జూలై 18, ప్రభాతవార్త:**

తప్పొకరు చేస్తే..నష్టం మరొకరికి జరిగిందన్న పరిస్థితి ఇది. రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకున్నా అర్హులై ఉండీ లబ్ధి పొందలేక పోతున్నారు కొందరు. ఇందుకు కారణం వారు ప్రజా పాలన గ్రామసభల్లో ఇచ్చిన దరఖాస్తు కంప్యూటర్‌లో నమోదు కాకపో వటమే. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ల్లో భాగంగా కొన్ని సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టింది. వీటికి లబ్దిదారుల ఎంపిక కోసం ప్రత్యేకంగా గత సంవత్సరం జనవరి 6 వరకు ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించి ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వీటన్నింటినీ కంప్యూటర్‌లో క్రోడీ కరించిన అనంతరం అర్హులైనవారికి సంక్షేమ పథకాలను అందచేస్తూ వస్తుంది. ఇంతవరకూ సక్రమం గానే ఉన్నప్పటికీ ప్రజాపాలన గ్రామసభల్లో దర ఖాస్తు చేసుకున్నవాటిలో కొన్నిచోట్ల పొరపాటున కంప్యూటర్‌లో నమోదు చేయక పోవటంతో వారికి ఇప్పటివరకూ ఎలాంటి సంక్షేమ పథకాలు అందటం లేదు. అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోనే ఇలాంటి లబ్దిదారులు మున్సిపల్ కార్యాలయం చుట్టూ తిరగటం గమనార్హం. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో భాగంగా గృహజ్యోతి, ఉచిత గ్యాస్ పథకాలను మొదటగా అమలు చేసింది. వీటిలో రెండు వందల యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్, గ్యాస్ సిలండర్‌కు పరిమిత సంఖ్యలో ఐదు వందల రూపాయలను లబ్దిదారుల ఖాతాలో వేస్తుంది. ఈ పథకాలకు అన్నిరకాలుగా అర్హులై ఉండి, ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తు చేసుకొని ఇప్పటివరకూ లబ్ధిపొందలేని పరిస్థితుల్లో కొంత మంది ఉన్నారు. వీరు మున్సిపల్, ఎంపిడివో కార్యాలయాల చుట్టూ ఇప్పటికీ తిరుగుతూనే ఉన్నారు. అయినా అధికా రుల నుంచి సరైన సమాధానం లేదు. ఒక్క అందోలు-జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోనే ఇలాంటి వారు పదుల సంఖ్యలో ఉండగా, మండల పరిధిలో చాలా మంది ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి దరఖాస్తులు ప్రతీ మండలంలో ఉన్నట్లు తెలుస్తుంది.



ప్రజా పాలన దరఖాస్తు రశీదు

గ్రామం / మున్సిపాలిటీ:
వార్డు నం.: 13th ward
మండలం: Andole
జిల్లా: Sangareddy
తేదీ:
అధికారి సంతకం:
పేరు:
హోదా:
ముద్ర:
RECEIVED
Andole - Jogipet Municipality
ప్రగతి పథం.. సకలజన హితం.. మన ప్రజా ప్రభుత్వం!

ప్రజాపాలన సభలో సంక్షేమ పథకాలకోసం చేసుకున్న దరఖాస్తు



మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్‌కుమార్



మున్సిపల్ కమిషన్ రవీందర్

### దరఖాస్తుల నమోదుకు అవకాశం ఇస్తేనే...

ప్రజాపాలనా దరఖాస్తులు కంప్యూటర్‌లో నమో దైన వాటిలో సవరణలు చేసుకునేందుకు ప్రభుత్వం అవకాశం ఇచ్చినప్పటికీ పొరపాటున కంప్యూటర్‌లో దరఖాస్తులు నమోదు చేసుకునేందుకు మాత్రం ఇప్పటి వరకు అవకాశం ఇవ్వలేదు. దీంతో ఏడాదిన్నరగా అన్ని విధాలుగా అర్హులై ఉండీ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి పొందలేకపోతున్నారు. ప్రభుత్వం వీటి మిస్సింగ్ దరఖాస్తుల నమోదుకు ఎప్పుడు అవకా శం ఇస్తారా అని లబ్దిదారులు ఎదురు చూస్తున్నారు. ఈ పరిస్థితుల్లో అధికారుల తప్పిదం వల్ల తామెం దుకు నష్టపోవాలంటూ అర్హులైన లబ్దిదారులు అస హనం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంలో ఉన్నతాధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అర్హులైన లబ్దిదారులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు. ఏడాదిన్నరగా నిరీక్షి స్తున్నా ఈ విషయంలో అటు అధికారులుగానీ, ప్రజా ప్రతినిధులుగానీ ఎవరూ చొరవ తీసుకోవటంలేదు.

### అర్హులకు పథకాలు అందేలా చూడాలి

**మాజీ కౌన్సిలర్ తుపాకుల సునీల్‌కుమార్**

ప్రభుత్వ పథకాలకు అర్హులై ఉండి కేవలం ఆన్ లైన్‌లో దరఖాస్తులు ఫీడింగ్ చేయని కారణంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందకుండా చేయటం సరి కాదు. కంప్యూటర్‌లో పొందుపరచటంతో అధికారుల తప్పిద వల్ల నిజమైన లబ్దిదారులు నష్టపోతున్నారు. ఇలాంటి వారి విషయంలో అధికారులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తు చేసుకొని ఆన్‌లైన్‌లో నమోదుకానివారికి లబ్ధిచేకూరేలా చూడాలి.

### అవకాశం ఇస్తే నమోదు చేస్తాం

**మున్సిపల్ కమిషర్ రవీందర్**

ప్రజాపాలన గ్రామసభల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసుకుని ఆన్‌లైన్‌లో ఫీడింగ్ కాని దరఖాస్తులను ఆన్‌లైన్ చేయడానికి ఇప్పటివరకు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. ఈ విషయంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. మిస్సైన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసేందుకు అవకాశం ప్రభుత్వం కల్పిస్తే అలాంటి వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేస్తాం. ప్రస్తుతానికైతే ఏ అవకాశం లేదు.

# బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షుడికి ఘనస్వాగతం

## నర్సాపూర్ పట్టణంలో బిజెపి భారీ ర్యాలీ



భారీర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షులు రామచందర్‌రావు, ఎంపి రఘునందన్‌రావు, తదితరులు



జెండాను ఆవిష్కరిస్తున్న రామచందర్‌రావు, ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, రాధామల్లేష్‌గౌడ్

**నర్సాపూర్, జూలై 18, ప్రభాతవార్త:**
భారతీయ జనతాపార్టీ తెలంగాణరాష్ట్ర నూతన అధ్యక్షులుగా ఎన్నికైన రామచంధర్‌రావు మొట్టమొదటిసారిగా నర్సాపూర్ పట్టణానికి వస్తున్న సందర్భంగా ఆయనకు నర్సాపూర్ బిజెపి నాయకులు ఘన స్వాగతం పలికారు. శుక్రవారం మెదక్‌జిల్లా పర్యటనలోభాగంగా హైదరాబాదు నుండి నర్సాపూర్ మీదుగా మెదక్ వెళుతున్న క్రమంలో నర్సాపూర్ సమీపంలోని శ్రీమల్లికార్జునస్వామి ఆలయం వద్ద నర్సాపూర్ బిజెపి నాయకులు బిజెపి మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మురళియాదవ్, రఘువీరారెడ్డి, బిజెపి ఓబిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు పాపాగారి రమేష్‌గౌడ్, సీనియర్ నాయకులు పెద్ద రమేష్‌గౌడ్, మాజీ కౌన్సిలర్లు బుచ్చేష్‌యాదవ్, లతారమేష్‌యాదవ్, గోద రాజేందర్, సంఘసాని సురేష్ తదితర బిజెపి నాయకులు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు, ఎంపి రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలకు నర్సాపూర్‌నకు రాగానే శ్రీ మల్లికార్జునస్వామి ఆలయంవద్ద గజమాలతో శాలువాలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. అనంతరం బిజెపి జిల్లా అధ్యక్షుడు వాల్‌దాస్ రాధామల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక బిజెపినాయకులతో కలిసి భారీర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీ శ్రీమల్లికార్జున స్వామి ఆలయం వద్ద డప్పుచప్పుళ్లతో బ్యాండ్ మేళాలతో డిజె సౌండ్‌లతో ప్రారంభమై నర్సాపూర్ మెయిన్‌రోడ్ బస్టాండ్ రోడ్డు మీదుగా చౌరస్తావరకు సాగింది. బిజెపి యువనాయకుల నృత్యాలతో మారుమ్రోగింది. ఈచౌరస్తావద్ద బిజెపిజెండాను బిజెపినాయకుల హర్షధ్వానాలమధ్య రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు ఆవిష్కరించారు. ఈచౌరస్తా ప్రాంతమంతా కాషాయమయంకాగా బిజెపిజిందాబాద్ నరేంద్ర మోడీజిందాబాద్ అంటూ పెద్దయెత్తున నినాదాలుచేయగా హోరెత్తింది. బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్‌రావు నర్సాపూర్ బిజెపి నాయకులను పలకరించిన అనంతరం ఎంపి రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డిలతో కలిసి మెదక్ పట్టణానికి బయలుదేరి వెళ్లారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు నీలి నాగేష్, సీనియర్ నాయకులు ఆంజనేయులుగౌడ్, నాయకులు నీరుడి చంద్రయ్య, బోర్ వెల్ రాంరెడ్డి, యాదగిరి, గుండం శంకర్, బాదే బాల రాజ్, సంఘసాని రాజు అరవింద్‌గౌడ్, దుర్గాప్రసాద్, రాములునాయక్, ఎల్లం, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



కార్యక్రమంలోమాట్లాడుతున్న ప్రొఫెసర్ రోహిత్ శ్రీవాత్సవ తదితరులు

### బివిఆర్‌ఐటిలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

**నర్సాపూర్, జూలై 18, ప్రభాతవార్త:**
నర్సాపూర్ సమీపంలోని బి.వి.ఆర్.ఐ.టి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో అప్లికేషన్ ఆఫ్ జి ఐ ఎస్ ఇన్ సివిల్ ఇంజనీరింగ్ అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాంను ప్రారంభించారు. ఈ ప్రోగ్రాం ఈనెల 18 నుండి 24 తేదీ వారం రోజులపాటు జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఐటి తిరుపతి ప్రొఫెసర్ రోహిత్‌శ్రీవాత్సవ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా ఇంజనీరింగ్ అధ్యాపకులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన జిఐఎస్ టెక్నాలజీని వివిధ అంశాలలో ఎలా ఉపయోగించాలో వివరిస్తూ ఆసక్తికరమైన విషయాలను వారికి వివరించారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో బివిఆర్‌ఐటి కళాశాల డైరెక్టర్ డాక్టర్ లక్ష్మీప్రసాద్, ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దుబే, సివిల్ విభాగం అధిపతి డాక్టర్ కృష్ణారావు, మేనేజర్ బాపిరాజు ఎవో సురేష్, అధ్యాపకులు పాల్గొన్నారు.

### పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



చిన్నశంకరంపేటలో డ్రై డే కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఓ

**చిన్నశంకరంపేట, జూలై 18, ప్రభాతవార్త:**
ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఓ దామోదర్ సూచించారు. శుక్రవారం మండలపరిధి అంబాజీపేటలో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి నీటి నిల్వలను తొలగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, వైద్య సిబ్బంది ఉన్నారు.

### లబ్దిదారులకు ఇళ్ల పట్టాల పంపిణీ



ఇళ్ల పట్టాలు పంపిణీచేస్తున్న దృశ్యం

**కొండాపూర్, జూలై 18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని గంగారం గ్రామంలో శుక్రవారం ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరు పత్రాలు అందించడం జరిగింది. కార్యక్రమంలో ఎంపిడిఓ సత్తయ్య, ఆత్మకమిటీ ఛైర్మన్ ప్రభు, మాజీ ఎంపిటిసి నర్సింహా రెడ్డి పంచాయతీ కార్యదర్శి మంజుల గ్రామ పెద్దలు నర్సింహారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ నర్సింలు, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అశోక్ యాదవ్, ఇంద్రమ్మ కమిటీ సభ్యులు స్వప్న, చంద్రమ్మ, హనుమంత్‌రెడ్డి. కిరణ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

### బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

**శివంపేట, జూలై 18, ప్రభాతవార్త:**
మండలంలోని చండి గ్రామానికి చెందిన శివమ్మ అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్‌గుప్తా బాధిత కుటుంబ సభ్యులకు 5వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు ముత్యంరెడ్డి, మాజీ ఉప సర్పంచ్ ఎల్లం, నాయకులు సత్యనారాయణయాదవ్, వెంకట్‌రెడ్డి, శంకరయ్య, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

### మతి భ్రమించి మాట్లాడుతున్న పిసిసి చీఫ్

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**

**మెదక్ టౌన్, జూలై 18, ప్రభాతవార్త:**
టిపిసిసి చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కెసిఆర్, హరీష్‌రావులపై టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ చేసిన వ్యాఖ్యల్లో ఆవగింజంతైనా నిజాలు లేవు. కెసిఆర్ తెలంగాణ తేకపోతే నీకు పిసిసి అధ్యక్షుడి పదవి ఎక్కడిది అని ప్రశ్నిచారు. ఉమ్మడి రాష్ట్రం ఉంటే మీరు జన్మలో పిసిసి అధ్యక్షుడు అయ్యేవారా? రేవంత్ మెప్పు కోసం మీ స్థాయిని దిగజార్చుకుని బజారుభాష మాట్లాడుతున్నారని అన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నడూ గెలవని మీరు ప్రజలకు సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారు. కెసిఆర్, హరీష్‌రావులను తిట్టడంలో ఉన్న శ్రద్ధ, రైతులకు యూరియా అందించడంలో చూపించండి. సింగూర్ నుండి సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోండి. 19 నెలల్లోనే 2 లక్షల కోట్ల అప్పు తెచ్చి పదేళ్లలో ఎఫ్ఆర్‌బిఎం పరిమితికి లోబడి నాలుగు లక్షల 20 వేల కోట్ల అప్పు తెచ్చిన కెసిఆర్‌ని తప్పుబట్టరాదన్నారు. ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాల ఉద్యోగాలు ఇస్తామని ప్రియాంకతో యూత్ డిక్లరేషన్ విడుదల చేయించి మరీ 11వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. అరవైవేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వాటిలో 50 వేలు కెసిఆర్ హయాంలో ఇచ్చిన నోటిఫికేషన్‌లే, నెలకు పదివేల కోట్ల అప్పు తెస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆడబ్బులను ఎక్కడకు మళ్లిస్తుందో మహేష్ కుమార్‌గౌడ్ చెప్పాలి. కెసిఆర్ అప్పుతెచ్చి అభివృద్ధి, సంక్షేమాల్లో తెలంగాణను దేశంలో అగ్రగామిగా నిలిపారన్నారు. ప్రజాదర్బార్ పెట్టి రోజూ ప్రజలను కలుస్తానన్న రేవంత్ కోతలపై మహేష్ మాట్లాడాలి. అప్పుల కోసం అడ్డదారులు తొక్కుతూ ప్రజలకు మీరే భారంగా మారారు.

స్థానిక ఎన్నికల్లో మీరు ఎన్ని ప్రలోభాలు పెట్టినా హస్తం గుర్తుకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరన్నారు. నదీజలాల్లో రేవంత్ రాష్ట్రానికి చేస్తున్న ద్రోహాన్ని అంకెలతో సహా బయటపెట్టినందుకే మా హరీష్‌రావుపై మహేష్‌గౌడ్ రంకెలు వేస్తున్నారు. రాహుల్‌గాంధేమో రాజ్యాంగం పట్టుకుని దేశం తిరుగుతుంటే రేవంత్, మహేష్‌కుమార్‌గౌడ్‌ల నుంచి కింది స్థాయి కాంగ్రెస్‌కార్యకర్తల దాకా రాజకీయకట్టుబాట్లు దాటి ప్రవర్తిస్తున్నారు. సాగునీటి రంగం మీ కాంగ్రెస్ నేతల ఎత్తులు. హరీష్‌రావు అనుభవం, పరిజ్ఞానం ముందు నిలబడేవికావు. హరీష్‌రావు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను టైం ఉన్నపుడు చూడండి. ఇందిరాగాంధీ 1984లో మరణించారు, 40యేండ్లు దాటింది. అయినా చెట్టుపేరు చెప్పి కాయలు అమ్ముకుంటున్న కాంగ్రెస్ నేతల తీరును చూసి జాలేస్తుందన్నారు. కెసిఆర్ మెదక్ బిడ్డ, మెదక్ ప్రజలకు ఎవరేమిటో అంతా తెలుసు. నిజామాబాద్ నుంచి వచ్చిన మహేష్‌కుమార్‌గౌడ్ చెప్పాల్సిన అవసరంలేదు. మెదక్ జిల్లా కేంద్రంగా మారినా, మెడికల్ కాలేజీ వచ్చినా, ఘనపురం ఆయకట్టు సామర్థ్యం పెంచడం, చెక్‌డ్యామ్‌ల నిర్మాణం కెసిఆర్ ఘనతే. అభివృద్ధి గురించి మాట్లాడే నైతికహక్కు కాంగ్రెస్ నేతలకు లేదన్నారు. బనకచర్లపై తప్పుచేసి ఇంకా బొంకితే నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని తెలిపారు. ఆరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్‌నేతలు చెబుతున్నారు. ప్రతిపక్షం కాదు అనే సోయి కూడా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగూర్ నుండి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి మహిళల మంగళహారతులు



రామచందర్‌రావుకు మంగళహారతులతో స్వాగతంపలుకుతున్న బిజెపి మహిళానాయకురాలు మాజీకౌన్సిలర్ ఎర్రగొల్ల లతారమేష్‌యాదవ్

**నర్సాపూర్, జూలై 18, ప్రభాతవార్త:**
బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన రామచంద్రరావు మెదక్ పర్యటనలో భాగంగా మొట్టమొదటిసారిగా నర్సాపూర్ పట్టణానికి వచ్చారు. ఈసందర్భంగా ఆయనకు బిజెపి మహిళానాయకురాలు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఎర్రగొల్ల లతారమేష్‌యాదవ్‌లతోపాటు పలువురు మహిళలు ఆయనకు మంగళహారతులు ఇచ్చి ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అందరి మహిళలను ఆప్యాయంగా పలకరించి మెదక్ పర్యటన నిమిత్తం నర్సాపూర్ నుండి మెదక్ వెళ్లిపోయారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్ ఎర్ర గొల్ల లతారమేష్‌యాదవ్‌తో పాటు రెండవ వార్డ్ మహిళలు నాయకులు ఎర్రగొల్ల రమేష్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### సత్యసాయి సేవాసమితి సేవలు అభినందనీయం

**-పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**



పూజలునిర్వహిస్తున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరు, జూలై 18, ప్రభాతవార్త:**
శ్రీసత్యసాయిబాబా సేవాసమితి ఆధ్వర్యంలో సమాజాభివృద్ధికి చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలోని శాంతినగర్ కాలనీలో గల సత్యసాయి బాబా మందిరంలో గురుపూర్ణిమను పురస్కరించుకొని వంద రోజులపాటు నిర్వహిస్తున్న కార్యక్రమాలలో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... సమాజంలోని అట్టడగు వర్గాల అభివృద్ధికి సత్యసాయి బాబా చేసిన సేవలు ప్రపంచవ్యాప్తంగా పేరు పొందాయని తెలిపారు. పటాన్‌చెరులో సత్యసాయి బాబా మందిరం నిర్మాణానికి సైతం గతంలో తాను సంపూర్ణ సహకారం అందించినట్టు గుర్తు చేశారు. గురుపూర్ణిమ ముగింపు ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని 3 వేలమంది భక్తులను పుట్టపర్తి సత్యసాయి బాబా ఆశ్రమానికి తీసుకెళ్లేందుకు 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందిస్తానని హామీ ఇచ్చారు. రాబోయే రోజుల్లోనూ సంపూర్ణ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, రామిరెడ్డి, గిరి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనతో కమలదళంలో జోష్



బిజెపి అధ్యక్షుడికి ఏడుపాయలదుర్గమ్మ మొమెంటో అందజేస్తున్న నాయకులు

**కొల్చారం, జూలై 18, ప్రభాతవార్త:**
రాష్ట్ర అధ్యక్షుడి పర్యటనతో కమల దళంలో జోష్ పెరిగిందని మండల పార్టీ అధ్యక్షుడు ఘనపూర్ హరీష్ అన్నారు. దీనితో స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుతామని ఆయన ధీమా వ్యక్తంచేశారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు పర్యటన నర్సాపూర్‌నుంచి శ్రీఏడుపాయల దుర్గాభవాని దర్శనం కోసం వెళ్తున్న సందర్భంలో మండల కేంద్రమైన కొల్చారంలో మండల అధ్యక్షుడు ఘనాపూర్ హరీష్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. అనంతరం బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు, మెదక్ ఎంపి రఘునందన్‌రావులను మండలపార్టీ అధ్యక్షులు హరీష్ బిజెపి నాయకులతోకలిసి శాలువాలతో పూలమాలతో ఘనంగా సన్మానించి ఏడుపాయల దుర్గాభవాని మొమెంటోను అందజేయడం జరిగింది. రాష్ట్ర అధ్యక్షుల పర్యటన భారతీయ జనతా పార్టీకి స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి వాతావరణం ఏర్పాటుచేయడానికి తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్‌దాస్ మల్లేష్‌గౌడ్, కొల్చారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఘనపూర్ హరీష్, మండల ప్రబారి చంద్రగౌడ్, జిల్లా నాయకులు సామల యాదగిరి, రాజేంద్రగౌడ్, చింతల యాదగిరి, జిల్లా కౌన్సిల్ నెంబర్ శేఖర్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి గిరి, రవి, నాని, మండల ఉపాధ్యక్షులు యోగొండ, వెంకట్, రవిగౌడ్, చంద్రశేఖర్, మండల కార్యదర్శి శివలాల్ రాష్ట్రానికి అధ్యక్షులు పూల్‌సింగ్, దళిత మోర్చా అధ్యక్షులు క్రిష్ణ, మైనారిటీ మోర్చా ఖలీల్, బూత్ అధ్యక్షులు సత్యనారాయణ, అంజ నాయక్, క్రిష్ణ, క్రిష్ణగౌడ్, కృష్ణముదిరాజ్, గంగరాజు, పోచందర్, ఆంజనేయులు, కృష్ణ, గోవర్ధన్, లింగం, అంజి, కృష్ణ, మహేష్, అనీల్, దుర్గాప్రసాద్ మండలం సీనియర్‌నాయకులు ప్రకాష్, శివ, మహేష్, సంతోష్, మానైన్య, సంగమేష్ తదితరులు పాల్గొన్నారు.

### కొనసాగుతున్న పిఆర్‌టియు సభ్యత్వ నమోదు



పిఆర్‌టియు సభ్యత్వాలు చేయిస్తున్న ఉపాధ్యాయ సంఘం బాధ్యులు

**జహీరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:**
పట్టణంలో పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం నాయకులు సభ్యత్వాల నమోదు కార్యక్రమాన్ని శుక్రవారం పిఆర్‌టియు జహీరాబాద్ అర్బన్ అధ్యక్షులు శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి తుకారామ్ చౌహాన్‌ల నేతృత్వంలో నిర్వహించినట్లు పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు తులసిరాం రాథోడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎన్ వరాలు, డి.విఠల్, రాష్ట్ర కార్యదర్శి స్వామిదాస్, జహీరాబాద్ అర్బన్ ఏరియాలోని రంజోల్, జిహెచ్ఎస్, జిపిఎస్, ఎంపిపిఎస్, ఎంఆర్‌హెచ్ఎస్, ఎంపిపిఎస్, పుగల్‌నగర ఎంపిపిఎస్ పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు సభ్యత్వాలు అందచేశారు. కార్యక్రమంలో ఆయాపాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు నాణుసింగ్, బషీర్, సబితారాణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



కురుమసంఘం మండలాధ్యక్షులుగా బాధ్యతలుస్వీకరిస్తున్న శ్రీశైలం

### కురుమసంఘం మండల అధ్యక్షులుగా శ్రీశైలం

**చౌటకూరు, జూలై 18, ప్రభాతవార్త:**
కురుమ సంఘం మండల అధ్యక్షులుగా మండల పరిధిలోని శివంపేట గ్రామానికి చెందిన మిరియాల శ్రీశైలంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శివంపేటలోని మల్లికార్జునస్వామి ఆలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన కురుమసంఘం కార్యవర్గ సమావేశంలోమడల కమిటీని ఎన్నుకున్నారు. కురుమసంఘం మండల అధ్యక్షుడితోపాటు ఉపాధ్యక్షులుగా గంగారపు మాణిక్యం (చౌటకూరు), ప్రధాన కార్యదర్శిగా బస్వాపురం సుభాష్ (వెంకటకిష్టాపూర్), సహాయకార్యదర్శిగా గొల్ల గోపాల్, కోశాధికారిగా రాజు, సలహాదారుగా ఆర్.మల్లేశంలను, మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కురుమసంఘం రాష్ట్ర నాయకులు నగేష్, జిల్లా అధ్యక్షులు గూడెం మల్లయ్యల సమక్షంలో కార్యవర్గాన్ని నియమించారు.

### సైబర్ మోసాలపై హైస్కూల్ విద్యార్థులకు అవగాహన

**చార్మినార్, జూలై 18 ప్రభాతవార్త :**
పాతబస్తీ దివాన్‌దేవిడిలోని డాన్ హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు సైబర్ క్రైమ్ సౌత్ జోన్ పోలీసులు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ సౌత్ జోన్ ఎస్ఐ బిక్షం మాట్లాడుతూ విద్యార్థులకు సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. సైబర్ మోసాల బారిన పడిన వారు వెంటనే 1930కు ఫోన్ చేయాలని, పోలీసులకు వెంటనే సమాచారం అందిస్తే తిరిగి డబ్బు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన తెలియజేశారు. గుర్తు తెలియని నెంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్‌ను ఎట్టి పరిస్థితిలోను రిసీవ్ చేయవద్దని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డాన్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ఆశు ఖన్నా, అడ్మినిస్ట్రేటర్ నర్గిస్, షజియుల్లా ఫిరాసత్, విద్యార్థులు పాల్గొన్నారు.

### తిరునిలయంలో ఘనంగా శ్రీమహాలక్ష్మి అమ్మవారికి కుంకుమార్చన

**సైఫాబాద్, జులై 18 ప్రభాతవార్త:**
తిరుమల తిరుపతి దేవస్థానములు, హిందూ ధర్మ ప్రచార పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో ఆషాఢమాసంను పురస్కరించుకుని హిమాయత్‌నగర్‌లోని టిటిడి బాలాజీభవన్ తిరునిలయంలో శుక్రవారం శ్రీమహాలక్ష్మి అమ్మవారికి అత్యంత వైభవం గా కన్నుల పండవగా కుంకుమార్చన కార్యక్రమం జరిగింది. వందలాది మంది మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి సహస్రనామాలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు టిటిడి ఉచితంగా కుంకు మార్చనకు కావాల్సిన పూజా సామాగ్రిని పంపిణి చేసింది. ఈ పూజా కార్యక్రమానికి జంటనగరాల నుంచి కాకుండా శివారు ప్రాంతాల నుంచి వందలాది మంది మహిళలు తరలివచ్చారు. భక్తులు దేవాలయంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం టిటిడి భక్తులకు తీర్థప్రసాదాల వితరణతోపాటు అన్నప్రసాద వితరణ గావించింది. భక్తులకు టిటిడి ఎఈవో యు.రమేష్, పరిషత్ సహాయ కార్యనిర్వాహణాధికారి చతుర్వేదుల సత్యనారాయణ, ప్రోగ్రాం అసిస్టెంట్ గూడురు హరినాథ్, టిటిడి కళ్యాణ మండపం మేనేజర్ నీరజ, ధర్మప్రచార మండలి సభ్యులు నిషిత, టిటిడి జూనియర్ అసిస్టెంట్ సతీష్‌రమణ తదితరులు భక్తులకు విశేషమైన సేవలు అందించారు.

### ఆలయ భూమిని అమ్మకానికి పెట్టిన హౌసింగ్ బోర్డ్ అధికారులు...

**కెపిహెచ్బి కాలనీ, జూలై 18, ప్రభాతవార్త**
కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలాజీ నగర్ డివిజన్ కె.పి.హెచ్.బి కాలనీ మూడవ రోడ్డులో ఉన్నటువంటి వరసిద్ధి వినాయక ఆలయ ప్రాంగణంలోని ఖాళీ స్థలాన్ని హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టాలని ప్రహరీ నిర్మించేందుకు ప్రయత్నించారు. దీంతో స్థానికులు అడ్డుకొని ఆలయ ప్రాంగణం లోపల ఉన్నటువంటి ఖాళీస్థలం ఆలయానికి సంబంధించినదంటు భక్తులు బిఆర్ఎస్ నాయకులు అడ్డుకొని నిరసన వ్యక్తం చేశారు. దేవాలయానికి సంబంధించిన స్థలాన్ని ఏ విధంగా ప్రహరీ నిర్వహిస్తారని వాగ్వాదానికి దిగి జైశ్రీరామ్ అంటూ నినాదాలు చేస్తూ ఎట్టి పరిస్థితులలో ఆలయ భూమిని ప్రహరీ నిర్మించి అమ్మకానికి పెట్టాలని చూస్తే ఊరుకోమని మహిళా భక్తులందరూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికే స్థానికంగా ఉన్న ఖాళీ స్థలాలను హౌసింగ్ బోర్డ్ అధికారులు అమ్మకానికి పెట్టి అవి సరిపోవడంలేదని ఆలయాల భూములను అమ్మకానికి పెట్టడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు.

### చిత్తారమ్మ బోనాలకు ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుకు ఆహ్వానం

**కెపిహెచ్బి కాలనీ, జూలై 18, ప్రభాతవార్త**
కూకట్పల్లి శ్రీశ్రీ చిత్తారమ్మ అమ్మవారి బోనాల సందర్భంగ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజుని ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నాయిని శ్రీనివాసరావు (చిన్న తులసి) తదితర సభ్యులు పాల్గొన్నారు.

## కుంటల ఆక్రమణలు తొలగించండి

**-పాశమైలారం కుంటల ఆక్రమణలపై హైడ్రా కమిషనర్**
**-నీటిపారుదలశాఖ ఉన్నతాధికారులకు విన్నవించిన ఎమ్మెల్యే జిఎంఆర్**



నీటిపారుదలశాఖ ఇంజనీర్‌ఇన్‌చీఫ్ అహ్మద్‌హుస్సేన్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, జూలై 18, ప్రభాతవార్త:**
ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామపరిధిలోగల ఆరుకుంటలు ఆక్రమణలకు గురికావడంతో వీటిపై ఆధారపడిన మత్స్యకారుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా ఏర్పాటుచేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తోపాటు నీటిపారుదలశాఖ ఇంజనీర్‌ఇన్‌చీఫ్ అహ్మద్ హుస్సేన్‌ను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాదులోని ఆయా కార్యాలయాలలో వారితో సమావేశమై కుంటల ఆక్రమణలపై వివరించారు. ప్రధానంగా పాశమైలారం పరిధిలోని కొత్తకుంట, పాపాయిగూడకుంట, గొల్లవానికుంట, ఉబ్బానికుంట, వడ్లవానికుంట, ఆరోటోనికుంటల పరిధిలోని 39ఎకరాల ఆరుగుంటలభూమి పూర్తిగా ఆక్రమణలకు గురైందని వారి దృష్టికి తీసుకెళ్లారు. కుంటలు ఆక్రమణలకు గురికావడం మూలంగా వీటిపై ఆధారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాల్లోనివారు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే ఆరుకుంటల పరిధిలో ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా తీర్చిదిద్దాలని ఆయన విజ్ఞప్తిచేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే చర్యలుచేపడతామని హామీ ఇచ్చారు.


నియామక పత్రాన్ని అందిస్తున్న మీసం నాగరాజుయాదవ్

## ఎస్సీ సెల్ మండల కన్వీనర్‌గా మల్లేశం

**చిన్నకోడూరు, జూలై 18, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల కన్వీనర్‌గా అల్లీపూర్ గ్రామానికి చెందిన మాంకాళి మల్లేశంను ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము విజయ్ నియమించినట్లు డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజ్‌యాదవ్ తెలిపారు. శుక్రవారం మల్లేశంకు నాగరాజు నియామకం పత్రాన్ని అందజేసి మాట్లాడారు. పార్టీలో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు. సర్కారు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. రాబోవు స్థానిక ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలన్నారు. తనపై నమ్మకం ఉంచి పదవి అప్పగించిన నాయకులకు మల్లేశం కృతజ్ఞతలు తెలిపారు.

**బాధిత కుటుంబానికి బియ్యం అందజేత...**

మండల పరిధిలోని కస్తూరిపల్లి గ్రామానికి చెందిన బండి సత్తయ్య అనారోగ్యంతో మృతి చెందగా పార్టీ మండల అధ్యక్షుడఉ బత్తిని గణేషన ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని డిసిసి ప్రధాన కార్యదర్శి మీసం నాగరాజుయాదవ్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మహేందర్‌రెడ్డి, గుండు వెంకటేష్, మల్లేశం, సంపత్, రాజు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో బోనాల వేడుక అత్యంత గొప్ప పండుగ

**కౌన్సిలర్ కాటం శోభరఘురామ్**



బోనాలు సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

**సిద్దిపేట అర్బన్, జూలై 18, ప్రభాతవార్త :** తెలంగాణలో బోనాల వేడుక అత్యంత గొప్ప పండుగ అని కౌన్సిలర్ కాటం శోభరఘురామ్ అన్నారు. సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని 42వ వార్డు స్పైస్ పాఠశాల యజమాన్యం ఆధ్వర్యంలో శుక్రవారం ఆషాడ మాస బోనాల సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె పాల్గొని మాట్లాడారు. ఆషాడ మాసంలో గ్రామదేవతలైన అమ్మవార్లను పూజించి నైవేద్యాలు సమర్పించడం వలన పిల్లాపాపలతో చల్లగా ఉండాలని అమ్మవార్లను వేడుకోవడం జరుగుతుందన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు రాకుండా అమ్మవార్లు కాపాడుతారని అందుకే బోనాలను సమర్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా బోనాల ఉత్సవాలలో భాగంగా చిన్నారుల నృత్య ప్రదర్శన, పోతరాజుల వేషధారణ అందరిని అకట్టుకున్నాయి. సంబరాలలో శ్రీకాంత్, హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లి దండ్రులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పద్మశాలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళతా

**-కొండపోచమ్మ డైరెక్టర్ గుండు లక్ష్మణ్**


గుండు లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న పద్మశాలి సంఘం అధ్యక్షుడు రాజారాం

**గజ్వేల్, జూలై 18 (ప్రభాతవార్త):** పద్మశాలిల సమస్యలను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్ గుండు లక్ష్మణ్ పేర్కొన్నారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు దేవులపల్లి రాజారాం, యువజన విభాగం అధ్యక్షుడు తలకొక్కుల ప్రేమ్‌కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్, పద్మశాలి సంఘం మాజీ సహాయ కార్యదర్శి గుండు లక్ష్మణ్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గుండు లక్ష్మణ్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తూంకుంట నర్సారెడ్డి తనను కొండపోచమ్మ ఆలయ డైరెక్టర్‌గా నియామకంకు కృషి చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్, గాడిపల్లి శ్రీనివాస్, గాడిపల్లి విజయ్‌కుమార్, సూర లింగం, శివకుమార్, పాశికంటి శ్రీనివాస్, మహేందర్, మహేష్, పోశెట్టి పాల్గొన్నారు.

## మహిళా గ్రూపు సభ్యులకు ఆరోగ్య పరీక్షలు

**వర్గల్, జూలై 18 (ప్రభాతవార్త):** ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వర్గల్‌లోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో మహిళా సంఘాల సభ్యులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ హరిత తెలిపారు. మండలంలోని చౌదరిపల్లి క్లస్టర్ పరిధిలో ఉన్న గ్రామ మహిళా సంఘానికి చెందిన ఐదుగురు చొప్పున గ్రామ సంఘం ప్రతినిధులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిసి నర్సింలు, సుభాష్, సిప శ్రీనివాస్, వివోఏలు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## భూ ఆక్రమణలపై చర్యలుండవా...!?

**బిజెపి మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి**

**అక్కన్నపేట, జూలై 18, ప్రభాతవార్త :** మండల పరిధిలోని సరిహద్దులో గల దాదాపు 150 నుండి 200ల ఎకరాల భూమిని అక్రమార్కులు చదును చేసి ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షులు రామంచ మహేందర్‌రెడ్డి ఆరోపించారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జనగామ జిల్లా బొత్తలపర్రె గ్రామానికి చెందిన కొంత మంది అక్కన్నపేట మండలానికి సంబందించిన భూములు ఆక్రమిస్తున్నారని రెవెన్యూ అధికారుల సమాచారం అందించినా పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయంలో గతంలో సర్వే నిర్వహించగా జనగామ, అక్కన్నపేట సర్వేయర్‌లు కుమ్మక్కై తప్పుడు పంచనామా నిర్వహించారని, పంచనామా రిపోర్టు ఆధారంగా రీసర్వే చేయించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, నాయకులు మోహన్‌నాయక్, కళ్యాణ్‌విష్ణుతో పాటు తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మహేందర్‌రెడ్డి

# ప్రభుత్వాన్ని కదిలించే వార్తలపై దృష్టిసారించాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**



మాట్లాడుతున్న హరీష్‌రావు

**సిద్దిపేట రూరల్, జూలై 18, ప్రభాతవార్త :** సామాజిక అంశాలను ఫోకస్ చేయడంతో పాటు ప్రభుత్వాన్ని కదిలించే వార్తలపై జర్నలిస్టులు దృష్టి సారించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేటలోని విపంచి వేదికలో రెండు రోజుల పాటు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన విలేకరుల పునశ్చరణ తరగతుల శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం ఆయన పాల్గొని మాట్లాడారు. జర్నలిస్టులు శిక్షణ ద్వారా నైపుణ్యాలు పొంది ప్రజల మన్ననలను పొందేలా ప్రతి విషయాన్ని విపులీకరించి రీతిలో వార్తలు రాయాలన్నారు. సమాజంలో యువత బెట్టింగ్ డ్రగ్స్ బారినపడి చెడిపోతున్నారని నిర్మూలన కోసం పరిశోధనాత్మక వార్తలు రావాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులుగా విషయ పరిజ్ఞానం పెంచుకోవాలన్నారు. సిద్దిపేట జర్నలిస్టులకు సొంత డబ్బులతో బీమా సౌకర్యం కల్పిస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వార్తల సేకరణలో సామాజిక ప్రభావం వంటి అంశాలు పూర్తిగా కొత్త రూపం దాల్చాయన్నారు. సాంకేతికతను సమగ్రంగా తెలుసుకుంటే వార్తల సేకరణ సులభం అవుతుందన్నారు. పాఠకుల వ్యక్తిగత అభిరుచులకు అనుగుణంగా వార్తలు ఉండాలన్నారు. త్వరలో మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఎఐ అనే అంశంపై సెమినార్ వర్క్‌షాప్ ఏర్పాటు చేస్తామన్నారు. సీనియర్ జర్నలిస్టు ఆర్టిఐ మాజీకమిషన్ దిలీప్‌రెడ్డి, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, వివిధ పత్రికల ఎడిటర్స్ మార్కండేయ, ఆర్.వి.రామారావు, మీడియా అకాడమీ కార్యదర్శి ఎన్.వెంకటేశ్వరావు, టియుడబ్ల్యుజె రాష్ట్ర అధ్యక్షులు విరహత్ అలీ, జిల్లా అధ్యక్షులు కలకుంట్ల రంగాచారి మాట్లాడారు. కార్యక్రమంలో జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.


గాంధీ సెంటర్ వద్ద జాతీయ రహదారిపై నిలిచిన వర్షపు నీరు


నత్తనడకన సాగుతున్న బ్రిడ్జి నిర్మాణం పనులు

# ఇది చెరువు కాదు..చేర్యాలే...

**చిన్నపాటి వర్షానికే నిలిచిన నీరు... అధికారుల నిర్లక్ష్యపు పనులకు నిలువుటద్దం... ఇబ్బందులు పడుతున్న జనం**

**చేర్యాల, జూలై 18,ప్రభాతవార్త**

అన్ని ఉన్నా..అల్లుడినోట్లో శని ఉన్నట్లు చేర్యాల దుస్థితి అలా నెలకొంది. చేర్యాల పట్టణ జనభా సుమారు 23వేలు ఉన్నా చుట్టూ మండలాల్లో కన్నా అన్ని రంగాల్లో ముందున్నా అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంలో ఉందని చెప్పక తప్పదు. చేర్యాల పట్టణంలో జాతీయ రహదారి విస్తరణ పనులు సుమారు ఏడాదిన్నరగా కొనసాగుతున్నా..ఇప్పటికీ కూడా పూర్తి కాకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. శుక్రవారం కురిసిన వర్షానికి రోడ్లన్ని జలమయమై వాహనాదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులెదుర్కొన్నారు. సాయంత్రం కురిసిన వర్షానికి పట్టణంలోని నీరంతా గాంధీ చౌక వద్ద నీరంతా నిలిచి చెరువులా ఏర్పాడింది. బ్రిడ్జి నిర్మాణ పనులు నత్తనడక సాగడంతో నీరంతా బ్రిడ్జి సమీపంలో ఆగి జాతీయ రహదారంతా నిండిపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులెదుర్కొన్నారు. ఆ నిర్మాణం పనులు త్వరగా పూర్తయితే అక్కడి నుండి కుడి చెరువులోకి మురుగు నీరుతో పాటు వర్షపు నీరు కూడా ప్రవహిస్తాయి. అయితే బ్రిడ్జి నిర్మాణ పనులు సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారులు పూర్తి చేయకపోవడంతో మురుగు నీరుతో పాటు వర్షపు నీరంతా నాళాల్లో నుండి రోడ్లపైకి ప్రవహిస్తుండటంతో ప్రయాణికులే కాకుండా ప్రజలు, దుకాణాదారులు నడవలేని పరిస్థితి నెలకొంది. జిల్లా అధికారుల పర్యవేక్షణ కరువవ్వడంతో కాంట్రాక్టర్ల, అధికారులు ఆడిందే ఆటగా పాడిందే పాటగా సాగుతోందని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఇప్పటికైన జాతీయ రహదారి పక్కన చేపట్టిన నాళాలతో పాటు గాంధీ సెంటర్ వద్ద నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేసే విధంగా కాంట్రాక్టర్లు, అధికారులు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.


నాచగిరి ఆలయ మాస్టర్ ప్లాన్‌ను పరిశీలిస్తున్న చైర్మన్ పల్లెర్ల రవీందర్

## నాచగిరిలో నూతన పాలకవర్గం మొదటి సమావేశం

**-పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించిన పాలకమండలి**

**వర్గల్, జులై 18 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన నాచగిరి శ్రీ లక్ష్మీనృసింహ్మాస్వామి ఆలయ నూతన పాలకవర్గం మొదటి సమావేశాన్ని చైర్మన్ పల్లెర్ల రవీందర్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించగా పాలక మండలి సభ్యులు పలు తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించి అర్చక మరియు సెక్యులర్ సిబ్బందితో పరస్పర పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్ మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించుటకు బయోమెట్రిక్ అటెండెన్స్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. విధులలో నిర్లక్ష్యం వహించేవారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని ఆలయ కార్యనిర్వహణాధికారి వి.విజయరామారావును కోరారు. ఆలయ మాస్టర్ ప్లాన్ పునరుద్ధరణ నిమిత్తం ప్రభుత్వానికి తగు నివేదికలు పంపించి ఆమోదింపజేయా లని, ప్రస్తుతం పనిచేస్తున్న సిసి కెమెరాలకు అదనంగా మరికొన్ని సిసి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఈఓను కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు జగ్గయ్యగారి శేఖర్‌గుప్త, దేశపతి ఉషశ్రీ, గాలి కిష్టయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, జగ్గన్నగారి సురేందర్‌రెడ్డి, తిరుమలరావు, రుద్ర శ్రీహరి, చందా నాగరాజు, ఎక్స్ అఫీషియో మెంబర్ జగన్నాథచార్యులు, ఆలయ సిబ్బంది సుధాకర్, నరేందర్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి ఉంటే బిసిని సిఎం చేయాలి

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు**

**మెదక్ టౌన్, జూలై 18, ప్రభాతవార్త:** నూతనంగా రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన రామచంద్రరావు మొదటిసారిగా మెదక్ జిల్లా వస్తున్న క్రమంలో జిల్లా అధ్యక్షుడు వల్దాస్ మల్లేష్‌గౌడ్ ఆధ్వర్యంలో మంబోజిపల్లి నుండి మెదక్‌లోని సాయి బాలాజీ గార్డెన్స్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మెదక్ జిల్లా కార్యకర్తల సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రఘునందన్‌రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు మాట్లాడుతూ తెలంగాణ లో 40 లక్షల సభ్యత్వం ఉన్న పార్టీ బీజేపీ అన్నారు. విమర్శలు చేసే పక్క పార్టీ నేతలు గత పదేళ్ల లో కేంద్రం ఇచ్చిన నిధుల గురించి ఎందుకు చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో పరిపాలన పక్కన పెట్టిందని అన్నారు. మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, రాష్ట్రంలో రైతులు పంట లు వేసుకుని సాగునీటి కోసం ఎదురుచూస్తుంటే రైతులకు సింగూరు నీటిని విడుదల చేయండి అంటే పట్టించుకోవడం లేదనీ అన్నారు. రైతులకు మోసం చేసిన పార్టీ కాంగ్రెస్ అన్నారు. మెదక్ జిల్లా అభివృద్ధి గురించి పార్లమెంట్ లో తన గళాన్ని వినిపిస్తున్న ఏకైక వ్యక్తి ఎంపి రఘునందన్ రావు అన్నారు. బీసీ రిజర్వేషన్ పై చిత్తశుద్ధి ఉంటే సీఎం రేవంత్ రాజీనామా చేసి బీసీ నీ సీఎం చేయాలని అన్నారు. కాంగ్రెస్ కేంద్రంలో ఉన్నప్పుడు దేశం వ్యాప్తంగా అవినీతి కి పాల్పడిందనీ ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 !! రిజర్వేషన్స్ లో 10!! ముస్లింలకు ఇస్తే బీసీలకు నష్టం జరుగుతుందనీ, మిమ్మల్ని స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించే బాధ్యత మాది అన్నారు. 2028 లో తెలంగాణ లో బీజేపీ నీ అధికారంలోకి తీసుకునే రావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారాని, దీనికి మీరు చేయాల్సిన కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళండమే పేర్కొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**సదాశివపేట, జూలై 18(ప్రభాతవార్త):** ఆషాడమాస ఉత్సవాలలో భాగంగా సదాశివపేటలోని దుర్గమ్మ సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పూజలు చేశారు. వర్షాకాలం మొదలైనప్పటి నుండి వానలు పడకపోవడంతో రైతులు దిగాలుగా ఉన్నారని దుర్గామాత కృపతో ఈరోజు వర్షం పడుతున్నందుకు ఆనందంగా ఉందఅన్నారు ఆయన వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మాజీ కౌన్సిలర్లు నాయకులు పాల్గొన్నారు.

# వర్షాలు సమృద్ధిగా కురిసి..పంటలు బాగా పండాలి

**మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు**

**సిద్దిపేట రూరల్/చిన్నకోడూరు, జూలై 18, ప్రభాతవార్త :**

అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి.. పంటలు బాగా పండాలని.. రంగనాయకసాగర్‌లో నీళ్లు ఉంటే సాగు నీరుకు డోకా ఉండదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట రూరల్ మండలం పుల్లూరు గ్రామంలో మున్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో దుర్గామాత ప్రథమ వార్షికోత్సవంలో శుక్రవారం ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి పోచమ్మ బోనాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం గేట్లు ఎత్తక నీళ్లు లేవని..కెసిఆర్‌కు పేరు వస్తుందని గేట్లు తెరవడం లేదన్నారు. అమ్మవారి దయతో అన్నింటా శుభం చేకూరాలన్నారు.

**చిన్నకోడూరులో...**

చిన్నకోడూరులో కట్ట మైసమ్మ విగ్రహ ప్రతిష్టా కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు పాల్గొని పూజలునిర్వహించి ఆశీస్సులు తీసుకున్నారు.

కార్యక్రమంలో లైట్‌మోటర్ వెకిల్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, అధ్యక్షులు కుండె తిరుపతి, ప్రతినిధులు బంక చిరంజీవి, కోనేటి కర్ణాకర్, కన్నారెడ్డి, ప్రణీత్‌రెడ్డి, వనం కనకరాజు, కటం సాయిలు, శివ పాల్గొన్నారు.


చిన్నకోడూరులో కట్టమైసమ్మ గుడిని ప్రారంభిస్తున్న హరీష్‌రావు

**ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేశాం...**

కెసిఆర్ సర్కారు హయాంలో ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేశామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. చిన్నకోడూరులోని జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌తో కలిసి కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ సర్కారు విద్యావస్థను పూర్తిగా పట్టించుకోవడం లేదన్నారు. విద్యాశాఖ సిఎం రేవంత్‌రెడ్డి చేతిలో ఉన్న ఒక్క రూపాయి కేటాయించడం లేదన్నారు. కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చి 20 నెలలు కావస్తున్నా ఒక తరగతి గది కొత్తగా కట్టలేదన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల సంఖ్య ఎందుకు తగ్గిందో రేవంత్‌రెడ్డి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. దాతల సహకారంతో దుస్తులు పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాలలో ఎంఈవో యాదవరెడ్డి, హెచ్ఎం లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు రాధాకృష్ణ శర్మ, కాముని నశ్రీనివాస్, కాముని ఉమేష్‌చంద్ర, జంగిటి శ్రీనివాస్, సదానందంగౌడ్, కనకరాజు, కొండం రవీందర్‌రెడ్డి, వెంకటేశం, మధుసూన్‌రెడ్డి, ఎల్లయ్య, పిన్నింటి అబ్బిరెడ్డి, గాజుల బాబు, ఫీల్డ్ అసిస్టెంట్ కదారి కనకయ్య తదితరులు పాల్గొన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో హరీష్ రావు మొక్కలు నాటారు.

## ప్రజ్ఞాపూర్ ఊర చెరువుకు నీటిని వదలాలి

**-బిజెపి నేత శ్రీనివాస్**

**గజ్వేల్, జూలై 18 (ప్రభాతవార్త):** కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు నుండి కాలువల ద్వారా ప్రజ్ఞాపూర్ ఊర చెరువుకు నీటిని వదలాలని బిజెపి యువ నాయకుడు సల్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16వ వార్డులో ఉన్న ఊర చెరువులో నీరు లేకపోవడంతో చెరువు కట్ట కింద ఉన్న పొలాలకు నీరు అందకపోవడంతో రైతులు ఇబ్బందిపడుతున్నారని, వెంటనే చెరువులోకి నీటిని విడుదల చేయాలన్నారు. గతంలో ఎప్పటికి కళకళలాడుతూ ఉండే చెరువు నీరు లేక బోసిపోయిందన్నారు. ప్రజ్ఞాపూర్ గ్రామానికి చెందిన అనేక మంది చెరువులో ఉన్న నీటితో బట్టలు ఉతుక్కొని స్నానాలు చేసేవారన్నారు. ఎవరైనా మరణిస్తే అంత్యక్రియలు అయిన తర్వాత స్నానం చేయడానికి సైతం చెరువులో నీళ్ల లేవని అన్నారు. వెంటనే అధికారులు స్పందించి కొండపోచమ్మ సాగర్ ప్రాజెక్టు నుండి ప్రజ్ఞాపూర్ ఊర చెరువుకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్

**జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి**

**హుస్నాబాద్ టౌన్, జూలై 18, ప్రభాతవార్త :** పేదలకు వరం సిఎం రిలీఫ్ ఫండ్ అని సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. శుక్రవారం పట్టణానికి చెందిన కొంతమంది గతంలో అనారోగ్యానికిగురై ఖర్చులను మంత్రి పొన్నం ప్రభాకర్ సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు మంత్రి క్యాంపు కార్యాలయంలో సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్యతో కలిసి అందచేశారు. చెక్కుల పంపిణీలో కాంగ్రెస్ నాయకులు చిత్తారి రవిందర్, పద్మ, కోమటి సత్యనారాయణ, వల్లపు రాజు, పున్నసది, భూక్య సరోజన, బూరుగు కిష్టస్వామితో పాటు తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి

**చిన్నకోడూరు, జూలై 18, ప్రభాతవార్త :** వర్షకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని డిఆర్‌డిఎ పిడి, మండల ప్రత్యేక అధికారి జయదేవ ఆర్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిహెచ్‌సిని సందర్శించి మెడికల్ ల్యాబ్, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ జనార్ధన్, ఎంపిఓ సోమిరెడ్డి, వైద్యాధికారి ఐశ్వర్య, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, ఎఫ్ఎ కనకయ్య, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలపై ఎబివిపి దాడి

**కొండాపూర్, జూలై 18(ప్రభాతవార్త):** మల్కాపూర్ రావ్స్ స్కూల్ ముందు ఏబీవీపీ ఆందోళన. యాజమాన్యానికి ఏబీవీపీ నేతలు మధ్య తోపులాట. ఏబీవీపి కార్యకర్తలపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై సోమేశ్వరి తెలిపారు. ఎస్ఐ వివరణ ప్రకారం శుక్రవారం ఏబీవీపీ కార్యకర్తల మని చెప్పి అక్రమంగా స్కూల్‌లోనికి ప్రవేశించి కంప్యూటర్లు కుర్చీలు విరగగొట్టి, స్కూల్ బస్సు అద్దాలను ధ్వంసం చేసి వైస్ ప్రిన్సిపల్‌పై పూల తొట్టిపడేసి గాయపరిచిన స్కూల్ పిల్లలను సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేశారు అని స్కూల్ డైరెక్టర్ గారు దమ్మనేని విశ్వాస రావు దరఖాస్తు ఇవ్వగా కొండాపూర్ ఎస్ఐ సోమేశ్వరి కేసు నమోదు చేశారు. కొండాపూర్, రావుస్ స్కూల్ అనుమతులు లేవని ఇంటర్నేషనల్ పేరుతో విద్యార్థులను మోసం చేస్తూ స్కూల్ నడుపుతున్నారని ఏబీవీపీ నేతలు ఆందోళనకు దిగారు. గురువారం మండలపరిధిలోని మల్కాపూర్ రావ్స్ స్కూల్ ముందు ఏబీవీపీనాయకులు ఆందోళనకు దిగారు. ఆందోళనకారులను పాఠశాల సిబ్బంది అడ్డుకోవడంతో మాట మాట పెరిగి ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. పాఠశాల యాజమాన్యం కొండాపూర్ పోలీసులకు సమాచారం ఇవ్వడంతో ఎస్సై సోమేశ్వరి పాఠశాలకు చేరుకొని ఆందోళన కారులను చెదరగొట్టారు. పాఠశాలలో వైస్ ప్రిన్సిపాల్‌పై విద్యార్థులపై దాడికి దిగి పాఠశాల బస్సు ధ్వంసం చేశారని పాఠశాల యాజమాన్యం కొండాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఏబీవీ కార్యకర్తలపై కేసు నమోదుచేసినట్లు ఎస్సై సోమేశ్వరి తెలిపారు.

## పాఠశాలలో ఉచిత వైద్య శిబిరం

**చేర్యాల, జూలై 18, ప్రభాతవార్త :** మండలంలోని ఆకునూరు గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉచితంగా వైద్య సేవలందించారు. శుక్రవారం శ్రీనివాస సూపర్ స్పెషాలిటీ దంత వైద్యశాల సిద్దిపేట ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం పాఠశాలలోని 250 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి సలహాలు, సూచనలు తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అయిలయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎక్సైజ్ అధికారులను కలిసిన కల్లుగీత కార్మికులు

**చేర్యాల, జూలై 18,ప్రభాతవార్త :** చేర్యాల ఎక్సైజ్ సిఐతోపాటు ఎస్సైలను కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో కల్లుగీత కార్మికులు అధికారులను కలిసి మాట్లాడారు. తమ సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ఈ సందర్భంగా వారు సానుకూలంగా స్పందించి తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తామని తెలియజేశారు. కలిసిన వారిలో ఆ సంఘం జిల్లా కార్యదర్శి బండకింది అరుణ్, పట్టణాధ్యక్షులు పచ్చిమడ్ల రాములు, ఉపాధ్యక్షులు గుడాల గణేష్, నేరెళ్ళ నరేష్, బొంగోని భాస్కర్, గుడాల రాజయ్య, బుడిగె శ్రీనివాస్, పచ్చిమడ్ల క్రిష్ణమూర్తి, బూడిద చందు, ఎలికట్టె రాము ఉన్నారు.

## ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలి

**-టియుజెఎసి చైర్మన్ సుల్తాన్ యాదగిరి**


అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న యాదగిరి

**గజ్వేల్ టౌన్, జూలై 18 (ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని తెలంగాణ ఉద్యమకారుల జేఏసి రాష్ట్ర చైర్మన్ సుల్తాన్ యాదగిరి అన్నారు. తెలంగాణ ఉద్యమకారుల జేఏసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శుక్రవారం గజ్వేల్‌ని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలిదశ ఉద్యమంలో 369 మంది తుపాకి తూటాలకు బలైపోయారని, మలిదశ ఉద్యమంలో 1200 మంది ఆత్మబలిదానాలు చేసుకున్నారని, మిగిలిన ఉద్యమకారులు శారీరకంగా, వృత్తి రీత్యా ఆర్థికంగా ఎంతో నష్టపోయారని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారులను ఆదుకుంటామని ప్రకటించిందన్నారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించు కోవడంలేదన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి వెంటనే గుర్తింపుకార్డులు ఇవ్వాలని, 250 గజాల స్థలంలో నాలుగు గదుల ఇల్లు నిర్మించి ఇవ్వాలని, ప్రతి నెల 30వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టియుజేఏసి జిల్లాఅధ్యక్షురాలు మహమ్మద్ సుల్తాన ఉమర్, కళాకారుల వేదిక రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి, రాష్ట్ర జర్నలిస్టుల విభాగం నాయకుడు పుట్ట రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లమల్ల శ్రీనివాస్, ఏలూరు బాబు, విద్యార్థి రాష్ట్ర నాయకుడు రాజేంద్రప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి మోత్కూరు మల్లేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు గందమల్ల యాదగిరి, గిరిపల్లె మల్లేశం, చంద్రకళ, అక్కారం నర్సింలు, కాళిదాసు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ సభ్యత్వ నమోదు

**సంగారెడ్డి మున్సిపాలిటీ జూలై 18, ప్రభాతవార్త :** గురుకుల పాఠశాలల్లో విద్యార్థులను ఒత్తిడికి గురిచేసే విధంగా టైం టేబుల్ ఉన్నందున వెంటనే టైం టేబుల్ మార్చాలని, పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, నైట్ డ్యూటీ చేసిన టీచర్లకు తెల్లవారి ఉదయమే విధుల నుండి సెలవు తీసుకునే అవకాశం కల్పించాలని, టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు అన్నారు. టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సంగారెడ్డి పట్టణంలోని బీసీ రెసిడెన్షియల్, మైనారిటీ రెసిడెన్షియల్ ఇతర పాఠశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి మండల ఉపాధ్యక్షులు ఎ.బసవరాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు హనుమాన్ ఆలయంలో పుష్యమి కార్తె పూజలు

**సిర్గాపూర్, జూలై 18, ప్రభాతవార్త:**
మండలంలోని స్వయంభూ శ్రీసీమాంజనేయస్వామి ఆలయంలో ఈ నెల 19న పుష్యమి కార్తెను పురస్కరించుకుని శనివారం ఆలయంలో అభిషేకం, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయాధార్మిక ఆధ్యాత్మిక సేవా సదన్ ట్రస్ట్ బాధ్యులు తెలిపారు. పూజా కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా హరిభక్త పారాయణ్ శ్రీకరన్ గజేంద్రభారతి మహారాజ్ హాజరవుతున్నారన్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులకు తీర్థప్రసాదాల వితరణ ఉంటుందన్నారు.

## వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యం

**హవేళిఘనపూర్, జూలై 18, ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని డాక్టర్ పెంటాగౌడ్ అన్నారు. శుక్రవారం నాడు మెదక్ జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిభాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ డిగ్రి కళాశాలలో వ్యక్తిగత పరిశుభ్రత, ప్రథమచికిత్స కార్మియో పల్మనరీ రిససిటేషన్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు పరిశుభ్రత అవసరంపై వివరించారు. ఈకార్యక్రమంలో కొండల్‌రెడ్డి, ఆనందం తదితరులు పాల్గొన్నారు.

## దోసపల్లిలో ఘనంగా బోనాల ఉత్సవాలు

**-పాల్గొని పూజలు చేసిన నగేష్ శెట్కార్**



దోసపల్లి బోనాల ఉత్సవాల్లో పోతురాజుల విన్యాసాల దృశ్యం

**మనూర్, జూలై 18, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని దోసపల్లిలో బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. బోనాల ఉత్సవాలకు ఉమ్మడి మెదక్ జిల్లా ప్రణాళిక సంఘం మాజీసభ్యులు నగేష్‌కుమార్ శెట్కార్, డిసిసి ప్రధాన కార్యదర్శి పట్లోళ్ల చంద్రశేఖర్‌రెడ్డి, కాంగ్రెస్ యువనేత సాగర్ శెట్కార్‌లు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పోతురాజుల విన్యాసాలు, యువకుల కేరింతల మధ్య గ్రామమహిళలు బోనాలను తలపై ఎత్తుకుని ఆలయానికి ఊరేగింపుగాచేరుకుని ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి బోనాలనుసమర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు గంపల సిద్దారెడ్డి, ఉపాధ్యక్షులు శివకాంత్‌పాటిల్, గ్రామ మాజీసర్పంచ్ దిగంబర్‌రెడ్డి, పాండురంగా రెడ్డి, నిగప్పపాటిల్, విజయ్‌కుమార్‌పాటిల్, మైపాల్‌రెడ్డి, దత్తు, శ్రీనివాస్ రెడ్డి, పాండు, సిహెచ్ నర్సింలు, వెంకట్‌రాంరెడ్డి, డాక్టర్ అమృత్, శివ కుమార్, గట్ల లింగప్ప, సుధాకర్, బిరాదర్ దత్తు, ఉమాకాంత్, మహేస్, రాజు, నారాయణ, అశోక్, వీర్‌శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## మూత పడ్డ పాఠశాల పునఃప్రారంభం

**-పాఠశాలలో 18 మంది విద్యార్థులు**



తొల్యాతాండలో పాఠశాలను పునఃప్రారంభిస్తున్న ఎంఈఓ శ్రీనివాస్

**సిర్గాపూర్, జూలై 18, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని తొల్యాతాండాలోని పాఠశాలలో విద్యార్థులు లేక గత విద్యాసంవత్సరంలో పాఠశాలను మూసేశారు. 2025-26 విద్యాసంవత్సరాన్ని పురస్కరించుకుని పాఠశాలలో 18మంది విద్యార్థులను చేర్పించి తిరిగి పాఠశాలను ప్రారంభం అయ్యేలా మండల విద్యాధికారి నాగారం శ్రీనివాస్ తగుచర్యలు తీసుకున్నారు.

## డబుల్‌బెడ్‌రూంలు అందేవరకు పోరాటం

**-విలేకరులతో బిఆర్ఎస్ నాయకులు**




విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న బిఆర్ఎస్ నాయకులు

**జహీరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:**
మండలపరిధిలోని హోతి(కె) గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూంలు లబ్ధిదారులకు అందుతాయని, ఇళ్లు అందేవరకు బిఆర్ఎస్ పోరాడుతుందని, లబ్ధిదారులు అధైర్యపడాల్సిన అవసరంలేదని బిఆర్ఎస్ నాయకులు భరోసా ఇచ్చారు. ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆదేశంమేరకు పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో నామా రవికిరణ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్‌ప్రభుత్వం 36కోట్ల రూపాయలు వెచ్చించి 660 డబుల్ బెడ్‌రూం ఇళ్లను పేదలకోసం నిర్మించిందని, రాజకీయాలకు అతీతంగా అధికారుల సమక్షంలో లాటరీ పద్ధతితో లబ్ధిదారులను గుర్తించినట్లు గుర్తుచేశారు. గుర్తించిన లబ్ధిదారులకు వెంటనే ఇళ్లను కేటాయించాలని, అధికారులు స్పందించకుంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్, పట్టణ అధ్యక్షులు శివప్ప, పట్టణపార్టీ మాజీ అధ్యక్షులు మహమ్మద్ యాకూబ్, విద్యార్థి విభాగం అధ్యక్షులు రాకేష్, నాయకులు తులసి, పురుషోత్తంరెడ్డి, నర్సింహారెడ్డి, అలీ, గణేష్, నరేష్‌రెడ్డి, దీపక్ అప్పి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి**

**పెద్దశంకరంపేట, జూలై 18, ప్రభాతవార్త:**
పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి అన్నారు. లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను శుక్రవారం ఎమ్మెల్యే సంజీవరెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవరెడ్డి మాట్లాడుతూ, త్వరలో జరగబోయే స్థానికసంస్థల ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీదే విజయమని ఆ దిశగా కార్యకర్తలు, నాయకులు సంఘటితంగా కలిసిమెలిసి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమపథకాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. అనంతరం స్థానిక మోడల్ పాఠశాలను సందర్శించి కాంపౌండ్‌వాల్ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించడంతో పాటు కస్తూర్బావిద్యాలయంలో అదనపుగదులు, టాయిలెట్స్ పనులకు శంకుస్థాపనచేశారు. మండలంలో విద్యాభివృద్ధికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఇంఛార్జి తహసీల్దార్ శ్రీనివాస్, ఇంఛార్జి ఎంపిడిఓ షాకీర్ అలీ, నాయకులు రాయిని మధు, నారాగౌడ్, ఆర్ఎన్.సంతోష్, సుభాష్ గౌడ్, దాచ సంగమేశ్వర్, బాసాద రాజు, రాజేందర్‌గౌడ్, కుంట్ల రాములు, కుంట్ల శ్రీను, విఠల్, గోవింద్రావు, భానుగౌడ్, జహంగీర్, రాజునాయక్, ఎంఈఓ వెంకటేశం. ప్రిన్సిపాలు విజయ, సరిత తదితరులున్నారు.

# బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షునికి స్వాగతం

**గుమ్మడిదల, జూలై 18, ప్రభాతవార్త:**
మెదక్ జిల్లా పర్యటనలో వెళ్తున్న సందర్భంగా మార్గం మధ్యలో గుమ్మడిదల టోల్ ప్లాజా వద్ద తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ నూతన అధ్యక్షులు రామచంద్ర రావుకు గుమ్మడిదల బిజెపి పార్టీ మండల అధ్యక్షులు కావలి ఐలేష్ ఆధ్వర్యంలో ఘనం స్వాగతం కార్యక్రమం నిర్వహిచారు. గుమ్మడిదల మండలం బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు సారా సృజన లక్ష్మి ్మ మహిళ నాయకుల బృందంతో మంగళ హారతి, పుష్పగుచ్ఛం, శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు, పట్ట బద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ చిన్నమ్మాయిల్ అంజిరెడ్డి, జిల్లా రథసారథి జిల్లా అధ్యక్షురాలు గోదావరి హాజరై అధ్యక్షుల వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అందెలి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాప్ రెడ్డి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు సామల అంజిరెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు గోవర్ధన్ రెడ్డి, జిన్నారం మండల అధ్యక్షుడు జగన్ రెడ్డి, గుమ్మడిదల ప్రధాన కార్యదర్శిలు రాజు, రవీందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు పెగడ సంజీవ, కోశాధికారి రాజశేఖర్, వీరారెడ్డి, కానుకుంట జైపాల్ రెడ్డి, ముత్యాల గౌడ్, సోముల్ల సత్యనారాయణ, గంగాగౌడ్, మాజీ అధ్యక్షులు యాదగిరి, రాజిరెడ్డి, బొల్లారం సీనియర్ నాయకులు ఆనందు కృష్ణారెడ్డి, గడ్డపోతారం సీనియర్ నాయకులు, నల్లవల్లి శేఖర్, జిన్నారం మండల సీనియర్ నాయకులు మహిళ కార్యకర్తలు సుంకరి కవిత, అనిత, రాణి, భూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర అధ్యక్షునికి స్వాగతం పలుకుతున్న బిజెపి నాయకులు

## డబుల్ బెడ్‌రూంలను లబ్ధిదారులకు అందచేయాలి

**-తహసీల్దార్‌కు బిజెపి నాయకుల వినతి**



తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

**జహీరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:**
జహీరాబాద్ పట్టణ శివారులోని హోతి(కె) గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం తాళాలను లబ్ధిదారులకు అందచేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు శుక్రవారం తహసీల్దార్‌కు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా పట్టణ బిజెపి అధ్యక్షులు పూల సంతోష్ మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులను గుర్తించి వెంటనే ఇంటి తాళాలు అందచేయాలన్నారు. అర్హులైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం తాళాలను అందించడంలో ఆలస్యం చేస్తే బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీనివాస్‌గుప్తా, మఠం విశ్వనాథ్, వీరన్న, బొగ్గుల సంతోష్, శోభారాణి, సోమ అనిల్, రాఘవేందర్, సురేష్, పూరి నాయక్, కర్కం నాగేందర్, నీలేష్, గద్దం శ్రీధర్, అప్పం రమేష్, పాలింకర్ సంతోష్, అప్పం శ్రవణ్, విశ్వనాథ్ యాదవ్, అరుణ్, జీవన్, జైన్ టేకూరి వెంకట్, బస్వరాజ్, వంశి చందు లావణ్య రాజు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే విద్యుత్ లైట్లు-పట్టించుకోరా ఎవరూ



ఝరాసంగంలో పట్టపగలే వెలుగుతున్న విద్యుత్ లైట్లు

**ఝరాసంగం, జూలై 18, ప్రభాతవార్త:**
నిత్యం ఆయాశాఖల అధికారులు తిరుగాడే మండలకేంద్రమైన ఝరాసంగంలో పట్టపగలు విద్యుత్ దీపాలు వెలుగుతున్నా పట్టించుకునేవారు కరువవడంతో విద్యుత్ వృథాగా మారుతోంది. ఝరాసంగం మండల కేంద్రం కావడంతో ఆయాశాఖల అధికారులు నిత్యం గ్రామానికివచ్చి విధులు నిర్వహిస్తూ ఉంటారు. గ్రామంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఉన్నా వృథాగా పట్టపగలు వెలుగుతున్న దీపాలను ఆర్పేయత్నం చేయకపోవడం విచారకరమని ప్రజలు మండిపడుతున్నారు. సభలు, సమావేశాల్లో వృథా చేయవద్దని (తాగునీరు, విద్యుత్ తదితర) మాటలు చెప్పే అధికారులు, పాలకులు గ్రామంలోని హనుమాన్ ఆలయం పక్కనేగల జంగంవాడలో రౌండ్ ద క్లాక్‌గా విద్యుత్ దీపాలు వెలుగుతున్నా పట్టించుకునేవారు లేకపోవడం విడ్డూరంగా ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వృథాగా వెలుగుతున్న విద్యుత్ దీపాలను ఆర్పే ఏర్పాట్లు చేయాలని ప్రజలు సూచిస్తున్నారు.

## సింగూరు నీటిని విడుదల చేయండి

**పావన్నపేట, జూలై 18, ప్రభాతవార్త:**
సింగూరు నుండి ఘనపురం ప్రాజెక్టుకు మొదటి విడతగా 0.005 టిఎంసిల నీటిని విడుదల చేయాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే శశిధర్‌రెడ్డి ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి విజ్ఞప్తి చేసినట్లు చెప్పారు. వర్షాకాలం ప్రారంభమై రెండునెలలు గడిచినా ఆశించిన వర్షాలు వడలేదన్నారు. దీంతో బోర్లు ఎండిపోతున్నాయని చెప్పారు. ఘనపురం ప్రాజెక్టు మొదటి విడతగా 0.005 నీటిని విడుదల చేయాలని కోరారు. సింగూరు నుండి న్యాయంగా మనపురం ప్రాజెక్టుకు 4 టిఎంసిల నీరు రావాల్సి ఉందన్నారు.

## డంపింగ్ యార్డు వద్దంటూ ప్రజల ధర్నా



డంపింగ్ యార్డు వద్దంటూ ధర్నా నిర్వహిస్తున్న ప్రజలు

**రామచంద్రాపురం, జూలై 18, ప్రభాతవార్త:**
కొల్లూరుతాండలో ఉన్న డంపింగ్‌యార్డును ఇక్కడి నుంచి తరలించాలని పరిసర ప్రాంతాల ప్రజలు శుక్రవారం ఆందోళనకు దిగారు. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొల్లూరుతాండ, కొల్లూరు డబుల్ బెడ్‌రూం వాసులు, ఇరికుంటతాండా వాసులు కొల్లూరుతాండానుంచి డంపింగ్ యార్డ్‌ను తరలించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తంచేశారు. ఇరికుంటతాండా మాజీ సర్పంచ్ సంతోషి శంకర్‌నాయక్ మాట్లాడుతూ కొల్లూరుతాండా శివారులోని 297లో ఆరు ఎకరాల్లో ఏర్పాటు చేసిన డంపింగ్ యార్డ్‌తో దుర్గంధంతో ప్రజలు నిత్యం పాట్లుపడుతున్నారని, అనారోగ్యాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నామని ఆందోళన వ్యక్తంచేశారు. డంపింగ్ యార్డ్‌ను తరలించాలని హైకోర్టు ఆదేశించినా అధికారులకు పట్టదా అని ప్రశ్నించారు. సంబంధిత అధికారులు స్పందించి డంపింగ్ యార్డును వెంటనే తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో చందునాయక్, హనుమంతునాయక్, విజయ్‌నాయక్, లక్ష్మణ్ నాయక్, శంకర్ నాయక్, రమేష్ నాయక్, దేవేందర్‌నాయక్, గోపాల్ నాయక్, బాబునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మను దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు



దుర్గమ్మను దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు ఎంపి రఘునందన్‌రావు

**పావన్నపేట, జూలై 18, ప్రభాతవార్త:**
బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్.రామచంద్రారావు శుక్రవారం ఏడుపాయల వన దుర్గమ్మను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. మెదక్ ఎంపీ రఘునందన్రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డితో కలసి ఏడుపాయలకు వచ్చిన ఆయనకు అర్చకులు శంకరశర్మ, పార్థివశర్మ, ఇఓ చంద్రశేఖర్ ఆలయ మర్యాదల ప్రకారం స్వాగతం పలికారు. రాజగోపురం వద్ద నుండి వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఇఓ చంద్రశేఖర్ వారిని శాలువాలతో సత్కరించారు. ఆయన వెంట జిల్లా బీజేపీ అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు, ఆలయ సిబ్బంది, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలి

**-జిల్లా విద్యాధికారి రాధాకిషన్**

**శివంపేట, జూలై 18, ప్రభాతవార్త:**
విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించి విద్యా బోధన చేయాలని జిల్లా విద్యాధికారి రాధా కిషన్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన శివ్వంపేట లోని ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగారు. పలు రికార్డులు పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలను సుందరీకరణకు కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నవీన్ అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ బుచ్యానాయక్, ప్రధానోపాధ్యాయులు బాలచంద్రం, ఉపాధ్యాయులు లక్ష్మణ్‌రావు, స్వప్నకుమారి, రాజేంద్రప్రసాద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ధ్యేయం

**-ఇందిరమ్మ మహిళా శక్తి సంబరాల్లో ఎంపి సురేష్‌శెట్కార్**




మహిళలకు వడ్డీలేని రుణాల చెక్కును అందచేస్తున్న ఎంపి శెట్కార్

**జహీరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:**
రాష్ట్రంలోని మహిళామణులను కోటీశ్వరులు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్ అన్నారు. శుక్రవారం డిఆర్‌డిఎ, ఇందిరా కాంతి ఆధ్వర్యంలో పట్టణంలోని శెట్కార్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన ఇందిరమ్మ మహిళాశక్తి సంబరాలకు ఎంపి సురేష్ కుమార్ శెట్కార్, టిఎస్ ఐఐసి చైర్మన్ తూర్పు నిర్మల జగ్గారెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొని ప్రసంగించారు. జహీరాబాద్ నియోజకవర్గంలో 60కోట్ల 50లక్షల రూపాయలను వడ్డీలేని రుణాలుగా అందచేశామన్నారు. మహిళలు ప్రమాదవశాత్తూ మరణిస్తే బీమా సౌకర్యం (10 లక్షలు) కల్పించామన్నారు. మహిళలు అన్నిరంగాల్లో రాణించేందుకు పెట్రోల్ బంక్‌ల నిర్వహణ అప్పగించామన్నారు. మహిళల కొరకు ప్రతి మండలంలో సోలార్ ప్లాంట్‌లు ఏర్పాటు చేయాలని, ఫలితంగా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ప్రతి మండలానికి 2 ఆర్టీసి బస్సులను అందచేసి ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నామన్నారు. పెట్రోల్ బంక్‌లు, డైరీ ఫామ్ పథకాల నిర్వహణకు మహిళలకు 5లక్షల నుంచి 20లక్షల రూపాయల వరకు రుణాలను అందివ్వనున్నట్లు వివరించారు. మహిళలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి 5లక్షల రూపాయలను అందిస్తున్నట్లు గుర్తు చేశారు. మహిళలను కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిరంగాల్లో రాణించేలా ప్రత్యేకచొరవ తీసుకుం టోందన్నారు. సమావేశంలో జిల్లా మహిళాధికారి, డిఆర్‌డిఏ ప్రాజెక్టు అధికారి జ్యోతి, అడిషన్ అధికారి సూర్యారావు, మున్సిపల్ కమిషనర్ డి. సుభాష్‌రావు, కాంగ్రెస్ నాయకులు శుక్లవర్ధన్‌రెడ్డి, అశోక్ అప్పారావు, నరేష్‌గౌడ్, ఎల్.జనార్ధన్ పాల్గొన్నారు.

## వనదుర్గమ్మకు బోనాలు తీసిన జాయింట్ కలెక్టర్



బోనాలు తీస్తున్న జాయింట్ కలెక్టర్ నగేష్ కుటుంబీకులు

**పావన్నపేట, జూలై 18, ప్రభాతవార్త:**
ఆషాఢమాసాన్ని పురస్కరించుకొని శుక్రవారం జాయింట్ కలెక్టర్ నగేష్ కుటుంబసభ్యులతోకలసి వనదుర్గమ్మకు బోనాలుతీశారు. ఏడుపాయలకు చేరుకున్న జాయింట్ కలెక్టర్ నగేష్ ఆయన కుటుంబీకులకు అర్చకులు ఆలయమర్యాదల ప్రకారం స్వాగతంపలికారు. అనంతరం దుర్గమ్మతల్లిని దర్శించుకొని ఒడిబియ్యంపోసి, బోనాలుతీసి మొక్కులు చెల్లించుకున్నారు. ఇఓ చంద్రశేఖర్ జాయింట్ కలెక్టర్ దంపతులను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పుణ్యక్షేత్రాల దర్శనానికి ఆర్టీసీ బంపర్ ఆఫర్

**-బిహెచ్ఈఎల్ డిపో మేనేజర్ సుధా**

**రామచంద్రాపురం, జూలై 18, ప్రభాతవార్త:**
పుణ్యక్షేత్రాలను దర్శించుకునేందుకు టిజిఎస్ ఆర్టీసి బంపర్ ఆఫర్ ప్రకటించింది. రాష్ట్రరాజదాని హైద్రాబాద్‌నుండి పుణ్యక్షేత్రాలైన అరుణాచలం, కాళేశ్వరం, భద్రాచలం తదితర పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకు ఆర్టీసీ ప్రయాణసౌకర్యం సులభతరంచేసింది. బిహెచ్ఈఎల్ డిపో నుంచి అరుణాచలంకు జూలై 25న, ఆగస్టు 8,14,15 తారీఖున రాజధాని ఎసి బస్సులు బిహెచ్ఈఎల్ నుంచి నడుస్తాయన్నారు. బస్సు టికెట్‌ధర రాను పోను ఒక్కొక్కరికి 5వేల రూపాయలు వసూలు చేస్తామన్నారు. జూలై26న భద్రాచలంకు సూపర్‌లగ్జరీ స్పెషల్‌బస్సులు నడుపుతున్నట్లు ఒక్కొక్కరికి రాను పోను 1200రూపాయలు, ఎసిబస్సుకు 1600 రూపాయలుగా నిర్ణయించామన్నారు. 30మంది భక్తులు పుణ్యక్షేత్రాలకు వెళ్లాలనుకుంటే మీరుకోరిన ప్రాంతంనుంచే బస్సుసౌకర్యం కల్పిస్తామన్నారు. పుణ్యక్షేత్రాలకు వెళ్లగోరేభక్తులు ముందస్తుగా సీట్లను రిజర్వ్ చేసుకునేందుకు డిఎన్.భూషణం9391072283, కె.రమేష్9063401072లలో సంప్రతించాలని డిపోమేనేజర్ సుధా ప్రయాణికులకు సూచించారు.

## తారా కళాశాలలో జాబ్ మేళా సక్సెస్

**సంగారెడ్డి టౌన్, జూలై 18, ప్రభాతవార్త:**
జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలోని తారా ప్రభుత్వ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళా సక్సెస్ అయిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రమేష్ తెలిపారు. ఎంఎస్ఎస్ కంపెనీ, హెచ్ఆర్‌స్క్వేర్ కంపెనీ, విద్యాంత్ ఎడ్యూటెక్ ప్రైవేట్ లిమిటెడ్, హానర్ ల్యాబ్స్ ప్రయివేటు లిమిటెడ్, హైటెక్ విస్తా ప్రయివేటు లిమిటెడ్, ఫ్లిప్‌కార్డ్, శ్రీరామ్‌చిట్స్ తదితర కంపెనీలు జాబ్ మేళా నిర్వహించాయన్నారు. జాబ్ మేళాలో సంగారెడ్డితోపాటు ఇతర జిల్లాల నుంచి 250మందికి పైగా అభ్యర్థులు పాల్గొనగా ప్రతిభ కనబర్చిన 99మంది అభ్యర్థులకు ఉపాధి అవకాశాలు దక్కాయని ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల డాక్టర్ జగదీశ్వర్, ప్లేస్మెంట్ సెల్ కన్వీనర్ డాక్టర్ రత్న ప్రభాకర్, డిఎస్కెసి కన్వీనర్ డాక్టర్ సుచిత్రసింగ్, ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సదయకుమార్, డాక్టర్ వాణి, ఆయాకంపెనీల అధికారులు, హెచ్ఆర్ మేనేజర్లు, అభ్యర్థులు పాల్గొన్నారు.

## నేడు ఆత్మ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారం

**జహీరాబాద్, జూలై 18, ప్రభాతవార్త:**
జహీరాబాద్ ఆత్మ కమిటి చైర్మన్‌గా నియమితులైన కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పి.రామలింగారెడ్డి కమిటీ చైర్మన్‌గా ఈ నెల 19న పట్టణంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఉదయం 11.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేస్తారని పార్టీ బాధ్యులు పేర్కొన్నారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, జహీరాబాద్ ఎంపి సురేష్‌కుమార్ శెట్కార్, సెట్విన్ చైర్మన్ ఎన్ గిరిధర్‌రెడ్డి, మాజీమంత్రి చంద్రశేఖర్, నాయకులు ఉజ్వల్‌రెడ్డి, మహమ్మద్ తన్వీర్ తదితరులు హాజరవుతున్నారన్నారు.

## ఆటోడ్రైవర్లకు పార్కింగ్‌స్థలం కేటాయించండి

**-ఆర్ఓ కృష్ణప్రసాద్‌ను కోరిన ఎమ్మెల్యే జిఎంఆర్**



ఆర్.ఓ కృష్ణ ప్రసాద్‌కు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్‌చెరు, జూలై 18, ప్రభాతవార్త:**
జాతీయ రహదారి విస్తరణలో భాగంగా లింగంపల్లి చౌరస్తాలో ఆటో డ్రైవర్ల స్టాండ్ లేకపోవడంతో నిరంతరం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, లింగంపల్లిలో నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ కింద సరిపడా స్థలం కేటాయించాలని జాతీయ రహదారుల సంస్థ ప్రాంతీయ అధికారి కృష్ణ ప్రసాద్‌ను పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి కోరారు. శుక్రవారం హైదరాబాద్‌లోని జాతీయ రహదారులసంస్థ కార్యాలయంలో కృష్ణప్రసాద్‌తో ఎమ్మెల్యే జిఎంఆర్ సమావేశమయ్యారు.

ఈసందర్భంగా ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. శేరిలింగంపల్లి నుండి ఇస్నాపూర్ వరకు ఆటోలు నడిపిస్తూ జీవనోపాధి పొందుతున్న వేలాది మంది డ్రైవర్లకు లింగంపల్లి చౌరస్తాలో ఆటో స్టాండ్ లేకపోవడం మూలంగా గిరాకీలులేక ఆర్థికంగా నష్టపోతున్నారని తెలిపారు. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం మూలంగా ఇప్పటికే తీవ్రంగా నష్టపోయామని ఇటీవల ఆటో డ్రైవర్ల జెఎసి సైతం తమకు విన్నవించిందని తెలిపారు. నూతనంగా నిర్మించిన లింగంపల్లి ఫ్లైఓవర్ కింద ఆటో డ్రైవర్లకు అనుగుణంగా పార్కింగ్ స్థలం కేటాయిస్తే వారి జీవితాలలో కొత్త వెలుగులు నింపవచ్చని కోరారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ప్రాంతీయ అధికారి కృష్ణప్రసాద్ త్వరలోనే ఇందుకుసంబంధించి ఉత్తర్వులు జారీచేస్తామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

## కాట్రియాల లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**రామాయంపేట మున్సిపాలిటీ, జూలై 18, ప్రభాతవార్త:**
రామాయంపేట మండలం కాట్రియాలకు చెందిన పలువురు లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించినట్లు జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కమ్మరి రమేష్‌చారి తెలిపారు. శుక్రవారం నాడు మెదక్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, ఇందులో భాగంగా కాట్రియాల గ్రామానికి చెందిన నక్క చిన్న రాములు, మన్నె రాజు, రావుగారి స్రవంతి, కొప్పుల సంతోష్‌కుమార్ అనారోగ్య కారణం చేత ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స తీసుకున్న తర్వాత సిఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. లబ్ధిదారులకు స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు చేతుల మీదుగా 1,74,000 విలువ గల చెక్కులను అందించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ సిఎంఆర్ఎఫ్ నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈచెక్కులు రావడానికి సహకరించిన ఎమ్మెల్యే రోహిత్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి చౌదరి సుప్రభాతరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నగేష్, మంచోజి మహేష్ తదితరులు పాల్గొన్నారు.